

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 18 | నవంబర్ | 2025 | పేజీలు : 17





# ఇక స్థానిక సమరం

- డిసెంబర్ రెండో వారంలో నోటిఫికేషన్ ?
- తొలుత గ్రామ పంచాయతీ ఎన్నికలు !
- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

సూర్య బ్యూరో ఉమ్మడి వంరంగల్ , నవంబర్ 17, మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల పై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజా పాలన వారోత్సవాల తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ 1వ తేది నుండి 9వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన వారోత్సవాలు నిర్వహించనున్నారు. అవి ముగిసిన వెంటనే డిసెంబర్ రెండో వారంలో షెడ్యూల్ విడుదల కానున్నట్లు సమాచారం. అయితే సర్పంచ్ ఎన్నికలు ముందు నిర్వహించి కొంత సమయం తరువాత ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించే అవకాశముందని తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల తో ఎన్నికల మిగతా 2లో..



## అంగరంగ వైభవంగా మహా రుద్ర యాగం

వేద ఘోషతో మార్మోగిన ఆలయ ప్రాంగణం

రుద్రుడి ఆశీస్సులకై శాస్త్రోక్తంగా 'అగ్ని స్థాపన' క్రతువు

వేద మంత్రాల నడుమ పవిత్ర అగ్ని జననం

159 హోమ గుండాలు 644 జంటలు

కార్తీక మాస మహా రుద్ర యాగ కార్యక్రమంలో

ముఖ్య అతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు

ఇనుగాల ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

5 లో

## పౌష్టికాహార లోపం లేని తెలంగాణను నిర్మించడమే లక్ష్యం

పిల్లలను ఆరోగ్యంగా ఉంచడంమే ప్రభుత్వ లక్ష్యం

అంగన్వాడి కేంద్రాలపై నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలి

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క

2 లో





## మై జీడబ్ల్యూఎంసి ఆప్ ద్వారా ఫిర్యాదులు చేసేలా అవగాహన కల్పించండి

బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

2 లో

వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమావేశం

## పొగమంచు కారణంగా రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయవద్దు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

4 లో



# పౌష్టికాహార లోపం లేని తెలంగాణను నిర్మించడమే లక్ష్యం

### కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలు

### ప్రీస్కూల్ చిన్నారులకు 100 మి.లీ పాలు పంపిణీ

ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 17 (మేజర్ న్యూస్): రాష్ట్రంలో పేదరికంలో ఉన్న పిల్లలను ఆరోగ్యంగా ఉంచడం కోసమే ప్రభుత్వం బలమైన ఆహారం అందించడానికి చర్యలు తీసుకుంటుందని, చిన్నపిల్లలు దేవుళ్లతో సమానంగా అంగన్వాడీ టీచర్లు చూసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని కృష్ణా కాలనీ అంగన్వాడీ కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం లోనే తొలిసారిగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రీస్కూల్ చిన్నారులకు ప్రతీరోజు 100 మి.లీ పాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటీడీఏ పీవో చిత్రమిశ్ర, అదనపు కలెక్టర్ మహేందర్ జి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని పోషకాహార లోపాన్ని అధిగమించి తెలంగాణ రాష్ట్రాన్ని పోషకాహార లోప రహిత తెలంగాణగా మార్చడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని, అంగన్వాడి కేంద్రాల్లో 3 నుండి 6 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు ప్రతిరోజు పాలను అందజేయడం జరుగుతుందని, ములుగు జిల్లాలో పేదరికంలో ఉన్న పిల్లలు అధిక సంఖ్యలో ఉండడంతో ఈ నూతన కార్యక్రమాన్ని ఇక్కడి నుండే ప్రారంభించడం జరిగిందని వివరించారు. పిల్లలకు అందించే ప్రతి ఆహారాన్ని అంగన్వాడీ టీచర్లు ప్రతిరోజు పరిశీలించాలని, అనారోగ్యానికి గురి చేసే వస్తువులు వచ్చిన పక్షంలో వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అంగన్వాడి సెంటర్లను బలోపేతం చేయడానికి ఇప్పటికే పలు నిర్ణయాలు తీసుకున్నారని, ప్రతి టీచర్ కు చీరలు పంపిణీ చేయడంతో పాటు వేతనాలను పెంచడం జరిగిందని అన్నారు. సొంత పిల్లల్లాగానే అంగన్వాడి పిల్లలను చూసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని సైతం అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని తెలిపారు. కార్పొరేట్ స్థాయి పాఠశాలకు దీటుగా సెంటర్లను బలోపేతం చేస్తున్నామని, ప్రతి సెంటర్ నిర్వాహకులు పిల్లల తల్లిదండ్రులతో నిత్యం సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అంగన్వాడీ టీచర్లు అనుకోకుండా మృతి చెందిన పక్షంలో వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం జీవో జారీ చేస్తుందని, సెంటర్లకు చెడ్డ పేరు రాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చడానికి కృషి చేస్తానని, అంగన్వాడి సెంటర్ లపై అంగన్వాడి సెంటర్ లపై నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి అంగన్వాడీ టీచర్లు క్రియాశీల పాత్ర వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన కార్యక్రమాన్ని ములుగు జిల్లా నుండి ప్రారంభించడం సంతోషకరంగా ఉందని, జిల్లాలోని ప్రతి సెంటర్లో పిల్లలకు సరిపోను ఆట వస్తువులు, పౌష్టిక ఆహారం అందించడానికి చర్యలు తీసుకుంటమని వివరించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడానికి ప్రతి ఒక్కరూ చొరువ చూపాలని అన్నారు. అనంతరం వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా పోస్టర్లు ఆవిష్కరించి మంత్రి సీతక్క మాట్లాడుతూ తల్లితండ్రులను ఎవరైతే పిల్లలు నిర్లక్ష్యం చేస్తారో వారి నుండి ఆస్తులను జప్తు చేసి తల్లితండ్రుల మీద మార్పిడి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాలపై ఏర్పాటు చేసిన పోస్టర్లు మంత్రి ఆవిష్కరించారు. ఈ విషయంలో సిడిపిఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు ఎంత కృషిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాల పంపిణీని ప్రారంభించి ప్రీస్కూల్ చిన్నారులకు ఉచిత 100 మీలీ లీటర్ల పాలను మంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, డిడబ్ల్యూఓ తుల రవి, సిడిపిఓ శిరీష, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.







## ఇక స్థానిక సమరం

మొదటి పేజీ తరువాయి..

నిర్వహణ కు సిద్ధపడగా అందుకు హైకోర్టు అభ్యంతరం తెలిపిన సంగతి తెలిసిందే. దీంతో ఈ ప్రక్రియ కు ముందడుగు పడలేదు. కోర్టు నిర్ణయానికి అనుగుణంగానే వెళ్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర కేబినెట్ లో మంత్రి వర్గం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో 24న హైకోర్టు వెలువరించే తీర్పు కోసం ప్రజలంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

### ప్రత్యేకాధికారుల పాలనలో...

కాగా స్థానిక సంస్థల పాలక వర్గాల పదవీ కాలం ముగిసి 20 నెలలు గడుస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం వీటన్నింటిల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. పాలక వర్గాలు లేకపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం , రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు విడుదల పూర్తిగా నిలిచింది. దీంతో స్థానిక వనరుల పై ఆధారపడాల్సి వస్తుంది. సరిపడా నిధులు లేక అభివృద్ధి పూర్తిగా నిలిచింది. కొన్ని పంచాయతీ ల్లో ట్రాక్టర్ డిజిల్ , కిస్తీలు , విద్యుత్ బిల్లులు చెల్లించలేని దుస్థితి ఉంది. పారిశుద్ధ్యం , తాగునీటి పనులకు పంచాయతీ సెక్రటరీలు అప్పులు చేయాల్సి వస్తుంది. దీంతో స్థానిక ఎన్నికలనే డిమాండ్ ప్రజల్లో బలంగాఉంది. రాజకీయ పార్టీలన్నీ ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాయి.

### డిసెంబర్ రెండో వారంలో నగారా మోగేనా...

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ఫలితం వెల్లడి కావడంతో కాంగ్రెస్ శ్రేణులలో జోష్ నెలకొంది. ఇదే ఉత్సాహంతో రాష్ట్ర కెబినెట్ నిర్ణయం తీసుకున్నదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికల నిర్వహణ కు తీసుకునే నిర్ణయాలను నివేదిక రూపంలో ఈ నెల 24 న రాష్ట్ర హైకోర్టుకు ప్రభుత్వం అందించాల్సి ఉంది. కాగా ఎన్నికల సంఘం స్థానిక పోరు కు అవసరమైన పూర్తి కసరత్తు చేసిన నేపథ్యంలో ఈ సారి ప్రభుత్వం ఎన్నికల పై స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటిస్తుందనే అభిప్రాయం అందరిలో వ్యక్తమవుతోంది. డిసెంబర్ రెండో వారం లో స్థానిక ఎన్నికలకు నగారా మోగనున్నట్లు తెలుస్తోంది.

# మై జీడబ్ల్యూఎంసి ఆప్ ద్వారా ఫిర్యాదులు చేసేలా అవగాహన కల్పించండి

వరంగల్ టౌన్, నవంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: మై జీడబ్ల్యూఎంసి ఆప్ ద్వారా ఫిర్యాదులు చేసేలా నగర ప్రజల్లో అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలోని 18, 19వ డివిజన్ లలో ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లుగా ఫిర్యాదులు వచ్చాయని టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి అందుబాటు లో ఉన్న ఖాళీ స్థలం చుట్టు కంచె వేయాలని ఒకవేళ ఎవరైనా అభ్యంతరాలు వ్యక్తం చేస్తే అట్టి మండల పరిధి లో గల తహసీల్దార్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మై జీ డబ్ల్యూ ఎం సి ఆప్ గురించి ప్రజల్లో చైతన్యం కలిగించాలని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే గ్రీవెన్స్ కు వచ్చి ఫిర్యాదు చేయకుండా ఉండాలంటే ఈ అప్ లో ఫిర్యాదు చేసేలా నగర వాసులకు అవగాహన కలిగించేలా అధికారులు, వార్డు ఆఫీసర్లు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. వివిధ అభివృద్ధి పనులకు చెందిన డాక్యుమెంట్స్ (ఏం బి లు) తదితరాల పత్రాల కదలిక తో పాటు బిల్లుల చెల్లింపు లు సంబంధిత ఫైల్స్ అకౌంట్స్ వరకు చేరే ప్రక్రియ జీ ఐ ఎస్ ద్వారా నమోదు జరగాలని దీని వల్ల భవిష్యత్తులో ఫైల్ కదలిక లు సులభం గా చూడవచ్చని ఇందుకోసం అధికారులకు సాంకేతిక శిక్షణ అందించేలా చూడాలని పేర్కొన్నారు. అసెస్మెంట్ ల సమాచారం తప్పుగా నమోదైన తరుణం లో అట్టి గృహాలకు 25 సార్లు పెనాల్టీ విధించిన నేపథ్యం లో వాటిని తొలగించడానికి మిషన్ మోడ్ లో చేపట్టి డివిజన్ ల వారిగా ఆర్ ఐ లకు జాబితాలు అందజేసి వారి పరిధి లో 25 సార్లు పెనాల్టీ పడిన నిర్మాణాలకు తొలగింపు చేసి వారు ఇప్పటి వరకు బకాయి పడి ఉన్న ఆస్తి నల్ల పన్ను ల మొత్తాన్ని చెల్లించేలా చూడాలని కమిషనర్ అన్నారు. ఇటీవల వరదల వల్ల సంభవించిన నష్టానికి చెందిన రిపోర్ట్ ను అధికారులు అందజేయాలని, మేయర్ సూచించినట్లు అత్యవసరం గా నిర్మించాల్సిన డ్రైన్ లు వాటికి




అనుసంధానం గా ఉన్న నాలా లకు చెందిన నిర్మాణాలకు చెందిన ప్రతిపాదనలు ఇంజనీరింగ్ అధికారులు అందజేయాలన్నారు. నగరం లో కమ్యూనిటీ హాల్ లకు సంబంధించిన ఆస్తి బల్దియా ది అని, కొన్ని ప్రాంతాల్లో నిర్వహణ సక్రమం గా ఉందని కొన్ని చోట్ల లోప భూఇష్టంగా ఉందని ఇది సరికాదని అన్నారు. నిరుపేదలు శుభకార్యాలు నిర్వహించుకునే విధంగా ధరలు అందుబాటు లో ఉండాలని , పెద్ద కమ్యూనిటీ హాల్ లు డిప్యూటీ కమిషనర్ (అడ్మిన్) అధీనం లో ఉంటూ పారదర్శకంగా నిర్వహించేలా చూడాలని కమ్యూనిటీ హాల్ ను ఆన్ లైన్ ద్వారా బుకింగ్ చేసుకోవడానికి వీలుగా ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రీవెన్స్ ఫిర్యాదుకు సంబంధించిన శానిటేషన్ వీధి దీపాలు టౌన్ ప్లానింగ్ విభాగాలకు చెందిన ప్రతి వారం అందజేసిన ఫిర్యాదుల పురోగతిని కాల్ సెంటర్ సిబ్బంది ఫిర్యాదు దారులకు ఫోన్ చేసి సమస్యల పురోగతిని అడిగి తెలుసుకొని అట్టి స్టేటస్ ను రికార్డులో నమోదు చేయాలని కమిషనర్ అధికారులకు సూచించారు. కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ ఎస్ ఈ సత్యనారాయణ, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ,డి ఎఫ్ ఓ శంకర్ లింగం ,సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ,పన్నుల అధికారి రామకృష్ణ ,ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు



గోవిందరావుపేట, నవంబర్ 17 (మేజర్ న్యూస్ సూర్య): కార్తీకమాస చివరి సోమవారం సందర్భంగా చల్వాయి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక అభిషేకాలు అర్చనలు చేయడం జరిగింది ఉదయం 8 గంటల నుండి ఆలయ పురోహితులు గోవర్ధన కిరణ్ కుమార్, సలేంద్ర రాజేంద్ర చారి, క్రాంతి కుమార్ గార్ల ఆధ్వర్యంలో మహా అన్నపూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. పూజల్లో పాల్గొన్న భక్తులందరూ ఓం నమశ్శివాయ నామస్మరణలతో ఆలయ ప్రాంగణం అంతా మారుమోగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులందరూ పాల్గొనడం జరిగింది.





# ఇండియన్ బ్యాంక్ ములుగు శాఖను ప్రారంభించిన మంత్రి సీతక్క



ములుగు, నవంబర్ 17, మేజర్ యూజ్ సూర్య : ములుగు జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ను సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా-శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగులో ఇండియన్ బ్యాంక్ కొత్త శాఖ ఏర్పాటు కావడం సంతోషకరమని, ప్రత్యేకంగా మహిళా సంఘాలు మరియు చిన్న వ్యాపార దారులకు ఇది మరింత సహాయకారిగా ఉంటుందని తెలిపారు. జిల్లా ప్రజలు బ్యాంక్ అందించే సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ శ్రవణ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

# రహదారుల భద్రత పై బాలకిషోర్ రెడ్డి స్పెషల్ ఫోకస్

## మండలంలోని పలు గ్రామాల్లో రోడ్డుకు అడ్డుగా ఉన్న ముళ్ళపొదలు తొలగింపు

## హర్షం వ్యక్తం చేస్తున్న వాహనదారులు


గీసుగొండ నవంబర్17 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రోడ్లపై ప్రజా సేవకులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు.వాహనదారులు ప్రయాణికుల భద్రతా దృష్ట్యా రోడ్డుకు అడ్డంగా ఉన్న పిచ్చి మొక్కలు,ముళ్ళపొదలు తొలగించడానికి సొంత ఖర్చులతో పనులు చేపట్టారు.మండలంలోని పలు గ్రామాల్లో రోడ్డుకు అడ్డంగా ముళ్ళ





పొదలు,పిచ్చి మొక్కలు ఉండటంతో వాటిని ట్రాక్టర్ డోజర్ సహాయంతో తొలగించి రోడ్డు ప్రమాదాల నివారణకు శ్రీకారం చుట్టారు.మండలంలో ఏగ్రామంలో అయిన రోడ్డుకు ఇబ్బందులు ఉంటే తమకు సమాచారం ఇస్తే వాటిని డోజర్,ట్రాక్టర్ సహాయంతో తొలగిస్తామని భరోసా కల్పించారు. వాహనదారులు ప్రయాణికుల భద్రతే తమ లక్ష్యమని పేర్కొన్నారు.కాగా ఎలుకుర్తి మనుగొండ రహదారి మధ్యలో రోడ్డుకు అడ్డంగా ముళ్ళ చెట్లు ఉన్నాయని స్కూల్ వ్యాన్ డ్రైవర్ ఇచ్చిన సూచన మేరకు వాటిని డోజర్ సహాయంతో తొలగిస్తున్నారు.ఈ కార్యక్రమంలో వీరగొని రాజ్ కుమార్, కందికొండ రాజకుమార్,చాపర్తి కనకయ్య,గాడుదుల బొంద్యాలు, ఏంబాడీ పరమేష్,మాదాసి రాంబాబు, తుప్పరి ఉదయ్,గుడిపల్లి రమణారెడ్డి,బేతినేని నరసింహారావు, మండల వీరస్వామి,దౌడు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొండెక్కిన కోడిగుడ్లు



వెంకటాపురం నూగూరు నవంబర్ 17 సూర్యా మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం లో కోడి గుడ్డు ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. గత నెలలో రూ.5 నుంచి రూ.6 విక్రయించగా.. ప్రస్తుతం రూ.7 నుంచి రూ.8 వరకు అమ్ముతున్నారు. వినియోగదారులు కొనేందుకు ఆలోచిస్తున్నారు. ఓ వైపు కూరగాయల ధరలు మండుతుండగా.ఇప్పుడు కోడిగుడ్డు ధరతో సామాన్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డిమాండ్కు తగ్గట్టు సరఫరా లేకపోవడమే ధర పెరుగుదలకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు. అదేవిధంగా అక్టోబరులో కిలో చికెన్ రూ.240 నుంచి రూ.260 పలకగా, ప్రస్తుతం రూ.20 నుంచి రూ.4 వరకు తగ్గింది. మాంసం ధరలు తగ్గినా గుడ్డురేటు పెరగడం గమనార్హం.

# అడ్మినిస్ట్రేటివ్ జడ్జి కి వరంగల్ బార్ వినతి పత్రం

వరంగల్ లీగల్: నవంబర్ 17: మేజర్ న్యూస్ (సూర్య)హైకోర్టు న్యాయమూర్తి, వరంగల్ జిల్లా న్యాయ వ్యవహారాల పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ కె విజయ సేన రెడ్డికి వరంగల్ బార్ అసోసియేషన్ సోమవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. వరంగల్ జిల్లా న్యాయవ్యవస్థ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను న్యాయమూర్తి దృష్టికి తీసుకు వచ్చినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వలుస సుధీర్, డి రమాకాంత్ లు తెలిపారు వినతిపత్రాన్ని సమర్పించింది.వరంగల్ జిల్లా కోర్టును వరంగల్ ప్రాంతానికి తరలించడం, ప్రత్యేక ఫ్యామిలీ కోర్టు మంజూరు, వరంగల్ కు అదనపు సబ్ కోర్టు ఏర్పాటు, డా. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలను కోర్టు హాల్లో ఏర్పాటు చేసేందుకు అనుమతి, బార్ అసోసియేషన్ భవనానికి లిఫ్ట్ ఏర్పాటు తదితర అంశాలను న్యాయమూర్తి దృష్టికి తీసుకురాగా సానుకూల స్పందన వ్యక్తం చేశారని తెలిపారు.హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన వారిలో ఉపాధ్యక్షులు మైదం జయపాల్,బార్ కార్యవర్గ సభ్యుడు ఇజ్జగిరి సురేష్ లు ఉన్నారు.



# రోడ్డు భద్రత... వినియోగదారుల హక్కుల పరిరక్షణ పై సదస్సు

నెక్కొండ నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో పలు కుటుంబాలు వీధినపడి చిన్నాభిన్నం అవుతున్నాయని, వివిధ శాఖల మధ్య సమన్వయంతోనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమని కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, సెక్రటరీ జనరల్ మొగిలిచర్ల సుదర్శన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర్గుపల్లి శ్రవణ్ కుమార్ లు అన్నారు. ప్రభుత్వంలోని వివిధ శాఖలను సమన్వయం చేస్తూ ఒకే వేదిక పైకి తీసుకొచ్చి వినియోగదారుల హక్కుల రక్షణకు ప్రతిష్టమైన చర్యలు గైకొనే దిశగా వరంగల్ జిల్లా కేంద్రంలో చైతన్య సదస్సు నిర్వహిస్తున్నట్లు సోమవారం సంయుక్తంగా జారీ చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసు, రవాణా శాఖ, తూనికలు కొలతల శాఖ, మున్సిపల్ శాఖల అధికారులతో వర్క్ షాప్ కొనసాగుతుందన్నారు. ఇ ట్టి సెమినార్ కం వర్క్ షాప్ లో చర్చించిన అంశాలతో రోడ్డు భద్రతపై వరంగల్ డిక్లరేషన్ వెలువడుతుందని, ఇందులో తెలంగాణతో పాటు సి సి ఐ, సి సి సి దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రతినిధులు, నిపుణులు హాజరవుతారన్నారు.



## ప్రజావాణి కి 62 దరఖాస్తులు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 17 (మేజర్ న్యూస్): సమస్య పరిష్కరించాలని, ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార నిమిత్తం ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 62 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలు 17, గృహ నిర్మాణ శాఖకు 12, పెన్షన్ 05, ఉపాధి కల్పనకు 1, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 27 దరఖాస్తుల వచ్చాయి. సమస్యలను విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 62 మంది దరఖాస్తుదారులతో కలెక్టర్, మీ సమస్య చెప్పండని అడిగి తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను సమయానికి పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైతే ఫీల్ పరిశీలనలు కూడా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డిఆర్డిఓ శ్రీనివాస్ రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్మీ అధికారులు



హనుమకొండ, నవంబరు 17 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను చెన్నైలోని ఆర్మీ రిక్రూటింగ్ డీడీజి , బ్రిగేడియర్ ఆర్. కె. అవస్థి, సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ డైరెక్టర్ కల్నల్ సునీల్ యాదవ్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్న ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీకి సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో బ్రిగేడియర్ ఆర్. కె. అవస్థి, కల్నల్ సునీల్ యాదవ్ చర్చించారు.



# గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి, నవంబర్.17, మేజర్ న్యూస్ (సూర్య): గ్రీవెన్స్ దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని ప్రధాన సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ (స్థానిక సంస్థలు, రెవిన్యూ) అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె అనిల్ కుమార్ తో కలిసి ప్రజల వద్ద నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ పట్టణానికి చెందిన తేజావత్ అశోక్ తనకు కురవి మండలం మోదుగులల గూడెం పరిధిలోని 107/ఎ లో మూడు ఎకరాల భూమి కలదని అట్టి భూమికి లేఅవుట్ పర్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకున్నానని ఇంతవరకు ఎటువంటి లేఅవుట్ నెంబర్ సమాచారం కాని ఇవ్వలేదని దయచేసి నా సమస్యను పరిష్కరించి త్వరగా పర్మిషన్ ఇప్పించగలరని కోరారు.మహబూబాబాద్ పట్టణానికి చెందిన కొంతమంది వ్యక్తులు సర్వేనెంబర్ 551 కింద బై నెంబర్లలో ఉన్న అసైన్ ల్యాండ్ ని 20 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి పట్టా పొంది వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నామని మాకు ఉన్నటువంటి భూమిని కేంద్రీయ



విద్యాలయమునకు కేటాయించుటకు చూస్తున్నందున తమకు న్యాయం చేయాలని కోరారు. గార్ల మండలం శేరిపురం గ్రామపంచాయతీ దుబ్బ తండా కు చెందిన లావణ్య కవిత 2019 సంవత్సరం నుండి 2024 వరకు వికలాంగుల పెన్షన్ తీసుకున్నానని తర్వాత ఇప్పుడు వికలాంగుల పెన్షన్ ఆగిపోయినదని... తాను మూర్ఛ వ్యాధి మానసిక వైద్యం తో సతమతమవుతున్నానని, అత్యంత నిరుపేద రాలినైన నేను ఒంటరిగా బతుకుతూ మా తల్లి గారి ఇంటి వద్ద జీవనం కొనసాగిస్తున్నానని నా పెన్షన్ తిరిగి ఇప్పించి కుటుంబ పోషణకు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన మొత్తం ( 97) దరఖాస్తులను సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశించారుఈ గ్రీవెన్స్ కార్యక్రమంలో డిఆర్డిఏ మధుసూదన రాజు, డిహెచ్ఎస్ఓ మరియన్న, డి ఏ ఓ విజయనిర్మల, హౌసింగ్ పీడీ రాజయ్య, సర్వే ల్యాండ్ సహాయ సంచాలకులు నరసింహ మూర్తి, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశి రామ్, మెప్మా అధికారి విజయ, లీడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి, పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, మైనింగ్ అధికారి కలెక్టరేట్ సూపర్డెంట్ వినోద్, భూభారతి కోఆర్డినేటర్ సురేష్ వివిధ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లేకుండా చూడాలి

### ధాన్యం కొనుగోలు నిరంతరం పర్యవేక్షణ జరగాలి
### అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 17 ,మేజర్ న్యూస్ సూర్య: పెండింగ్ లేకుండా చూడాలని అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిద ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తు లను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం లో వచ్చే దరఖాస్తు



లను ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీ పెట్టుకున్న వారికి తగు సమాచారం అందించాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు, మండల స్పెషల్ అధికారులు నిరంతరం విజిట్ చేస్తూ పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రీవెన్స్ కార్యక్రమనికి 39 దరఖాస్తు లు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీ వో లు, కలెక్టరెట్ ఏవో, అన్ని శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొగమంచు కారణంగా రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయవద్దు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




హనుమకొండ, నవంబర్ 17 ,మేజర్ న్యూస్ సూర్య: వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగటంతో వీలైనంత వరకు వాహనదారులు రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు. వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగడం కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రకటన చేస్తూ రాత్రి, తెల్లవారుజామున దట్టమైన పొగ మంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదాచారులను గుర్తించడం, వీక్షించే సామర్థ్యం తక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలను మానుకోవాలని సీపీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే పొగమంచు ఎక్కువగా ఉండే సమయంలో వాహనాలు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సీపీ సూచిస్తూ వాహనాలను వేగంగా నడపొద్దని, వాహనదారులు శ్రద్ధతో, నిదానంగా ప్రయాణించాలి. తక్కువ వీక్షించే సామర్థ్యం కారణంగా ఇతర వాహనాలు, పాదచారులు, మలుపులు, రోడ్డు విభాగాలు సరిగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున హెడ్లైట్లను లో బీమ్లో ఉంచి, ఫాగ్ లైట్లను వాడాలని సూచించారు. అత్యవసర సమయాల్లో ప్రయాణం తప్పనిసరి అయితే వాహనాల స్థితిని ముందుగానే తనిఖీ చేసుకోవంతో పాటు ముఖ్యంగా బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ఆకస్మికంగా ఓవర్టేక్ చేయడం, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడవద్దని, పోలీసుల సూచనలతో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనదారులు వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవడమే వరంగల్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన లక్ష్యమని సీపీ వెల్లడించారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి

# వెంటనే చర్యలు చేపట్టాలి



**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ప్రజావాణి కార్యక్రమానికి 139 వినతులు**



హనుమకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన వినతుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశపు హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలకు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు దరఖాస్తులు అందజేశారు.ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ, మున్సిపల్, తదితర సమస్యలపై ప్రజలు 139 వినతులను కలెక్టర్, అదనపు కలెక్టర్లకు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు వినతి పత్రాలను అందజేస్తూ తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను కోరగా అక్కడే ఉన్న సంబంధిత శాఖల అధికారులను వినతుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పలు మండలాలకు సంబంధించిన వినతులపై పరిష్కార చర్యల నిమిత్తం తహసిల్దార్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మహా రుద్ర యాగం



పరకాల, నవంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలో సోమవారం మహా రుద్ర యాగం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం వేద ఘోష తో మారుమోగింది. శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నందు నిర్వహించిన కార్తీక మాస మహా రుద్ర యాగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఉదయం విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, యాగశాల ప్రవేశం, రుత్విక్ వరణం, గోపూజ కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు రుద్ర నమకం, చమకాలను పఠిస్తూ మహా రుద్ర హోమాన్ని శాస్త్రోక్తంగా ప్రారంభించారు. లోక కల్యాణం, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కాంక్షిస్తూ స్థానిక ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో తలపెట్టిన శ్రీ మహా రుద్ర యాగం సోమవారం రోజున 51 మంది వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా ప్రారంభమైంది.159 హోమ గుండాలు, 644 లు జంటలు ఈ హోమంలో పాల్గొన్నారు ఓం నమః శివాయ' అనే పంచాక్షరీ మంత్రం, వేద మంత్రాల ఘోషతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. యాగంలో పాల్గొన్న భక్తులు, ప్రతికూల శక్తుల నుండి రక్షణ, కుటుంబంలో సంతోషం లభిస్తాయని విశ్వసిస్తూ శివుని అనుగ్రహం కోసం మొక్కులు చెల్లించుకున్నారు. యాగంలో పాలుపంచుకోవడానికి వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన వందలాది మంది భక్తులకు ఎలాంటి ఆటంకం లేకుండా భోజన సదుపాయం కల్పించే ఉద్దేశంతో ఇనుగాల ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. యాగ స్థలంలో ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండడంతో పాటు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు విశిష్ట సేవలను అందించారు. వీరితోపాటు అగ్నిమాపక సిబ్బంది, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, విద్యుత్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో సేవలందించి యాగకురతో దిగ్విజయంగా ముగియడంలో భాగస్వాములయ్యారు.








## మహా రుద్ర యాగం లో సతీ సమేతంగా పాల్గొన్న

# వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల

**హోమం సందర్భంగా ఇనగాల ట్రస్టు ద్వారా మహా అన్నదాన కార్యక్రమం**



పరకాల ,నవంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణ కేంద్రంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నందు సోమవారం నిర్వహించిన మహా రుద్ర యాగం లో సతీ సమేతంగా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి లు పాల్గొన్నారు. అనంతరం ఇనగాల ఛారిటబుల్ ట్రస్టు తరపున కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి స్వయంగా పాల్గొని వచ్చిన భక్తులందరికీ బోజనాలు వడ్డించారు.





## నిబద్ధతతో గ్రీవెన్స్ ఫిర్యాదు సమస్యలను పరిష్కరించండి

**బల్దియా కమిషనర్‌చాహత్ బాజ్ పాయ్**

**ప్రజల నుండి ఫిర్యాదులకు చెందిన వినతుల స్వీకరణ**

**వివిధ విభాగాలకు చెందిన 86 ఫిర్యాదులు స్వీకరణ**

వరంగల్ టౌన్, నవంబర్ 17 ,మేజర్ న్యూస్ సూర్య: నిబద్ధతతో గ్రీవెన్స్ ఫిర్యాదు సమస్యలను పరిష్కరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజా వాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులకు చెందిన వినతులను స్వీకరించి పరిష్కారార్థ నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఎస్ ఈ సత్యనారాయణ, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్ , డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఎం హెచ్ ఓ డా.రాజేష్, పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కోటగుళ్ళలో కార్తీక సోమవారం సందర్భంగా

# గోమాతలకు పూజలు

**స్వామివారికి అభిషేకాలు నాగాభరణంతో ప్రత్యేక అలంకరణ**

**కార్తీక చివరి సోమవారం ఆలయానికి పోటెత్తిన భక్తులు**

గణపురం నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ గోశాల గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణ, కార్తీక మాసాల్లో గోపూజ చేయడం ఆలయంలో ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా గోమాతను ప్రత్యేకంగా నూతన వస్త్రాలు పూలమాలలతో అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో గణపేశ్వరునికి అభిషేక కార్యక్రమాలు కొనసాగాయి. కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించి దీప దానాలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు



జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.





# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లోనే గ్రామాల అభివృద్ధికి మహర్దశ

**గ్రామాల అభివృద్ధికి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి**

**సిఆర్ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ , పంచాయతీరాజ్ నిధుల ద్వారా రూ. 7.5 కోట్ల వ్యయంతో బిటి రోడ్డు, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర నాగరాజు.**



వర్ధన్నపేట నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాలకు మహరశ కలుగుతుందని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ అన్నారు. సోమవారం ఐనవోలు మండల పరిధిలోని ఐనవోలు, ఒంటిమామిడిపల్లి, పున్నెల్ గ్రామాల్లో సిఆర్ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్, పంచాయతీరాజ్ నిధుల ద్వారా సుమారు రూ. 7.5 కోట్ల వ్యయంతో బీటీ రోడ్లు , అంతర్గత సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు, టీజీ క్యాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు లు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రతీ గ్రామీణ ప్రాంత అభివృద్ధే నిజమైన ప్రజా సేవ. రహదారులు, డ్రైనేజీలు వంటి ప్రాథమిక వసతులు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు మరింత ఎత్తుకు చేరతాయి. ఐనవోలు మండలంలోని ప్రతి గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం మా ప్రభుత్వ ప్రాధాన్యత అన్నారు. ప్రజలు నమ్మి ఇచ్చిన ప్రతి రూపాయిని పారదర్శకంగా, నాణ్యంగా అభివృద్ధి పనులపై ఖర్చు చేయడానికి నేను కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పేర్కొన్నారు. బీటీ రోడ్డు పనులు పూర్తయ్యాక గ్రామాల రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రజలకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కలుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ. 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు





అతీతంగా అందజేస్తున్నామనితెలిపారు.అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### జాతర ఏర్పాట్లపై వివిధ శాఖలతో సమీక్ష....

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి జాతర సమీపిస్తున్న సందర్భంగా సోమవారం పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి జాతరకు కావలసిన ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.వర్ధన్నపేట నియోజకవర్గానికి 100 పడకల ఆస్పత్రి కోసం ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు లో స్థల సేకరణ జరుగుతుందని దీనితో వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాల ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు ఆలయ కమిటీ ఛైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, హన్మకొండ జేబీఎం ఛైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, కుస చిరంజీవి, రాయపురం సాంబయ్య, కట్కూరి స్వామి, బోలేపల్లి మధు, చందర్ రెడ్డి, యాకుబ్ పాషా గ్రామ పార్టీల అధ్యక్షులు బరిగేల భాస్కర్, గిరిక రాజిరెడ్డి, ఇల్లెందుల సారయ్య, తో పాటు మహిళా అధ్యక్షురాలు ఇల్లెందుల ఎలీషా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాకర సాంబయ్య, కిసాన్ సెల్ అధ్యక్షుడు గ్యాదరి భాస్కర్ సీనియర్ నాయకులు మరియు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రోజు తడి చెత్త ప్లాంట్ కు చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయండి



## నగర మేయర్ గుండు సుధారాణి

### బయో కంపోస్టు ట్రయల్ రన్ ను కమిషనర్ తో కలిసి పరిశీలించిన మేయర్

### నగరం లో 5 ప్రాంతాల్లో యూనిట్ ల ఏర్పాటు

హనుమకొండ టౌన్, నవంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: ప్రతి రోజు 100 టన్నుల తడి చెత్త సేకరణ లక్ష్యం గా శానిటేషన్ సిబ్బంది పని చేయాల్సిన అవసరం ఉందని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం హన్మకొండ లోని బాల సముద్రం లో బల్దియా నిర్వహిస్తున్న వర్మీ కంపోస్ట్ యూనిట్ లో బయో కంపోస్టు ప్రక్రియ లో భాగం గా ఏర్పాటు చేసిన ట్రయల్ రన్ ను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పరిశీలించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగరానికి సంబంధించి సానిటేషన్ విధానంలో సుస్థిరమైన మార్పును తీసుకురావడానికి ఐదు బయో కంపోస్టు యూనిట్ల ఏర్పాటుకు టెండర్ అవార్డు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా స్థాపిత యూనిట్ పనితీరు పరిశీలనలు భాగంగా ట్రయల్ రన్ ను నిర్వహించడం జరుగుతుందని మిగతా నాలుగు యూనిట్ లు భీమారం వాటర్ ట్యాంక్, నయీమ్ నగర్ ,ఓల్ మార్కెట్, దేశాయి పేట ఫిల్టర్ బెడ్, కీర్తి నగర్ లో ఓపెన్ ప్లేస్, పోతన నగర్ లో లాండ్రోమార్ట్ పక్కన గల స్థలం ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నిర్దేశించిన ప్రాంతాలలో విజయవంతంగా కొనసాగడానికి వాటికి అవసరమైన తడి చెత్తను ఏ విధంగా సేకరించాలి, ఒక యూనిట్ కు ఎంత మంది సిబ్బంది అవసరం ఉంటుందో, ఎంత కంపోస్ట్ ఉత్పత్తి అవుతుంది, ఏర్పడ్డ కంపోస్ట్ ను ఏ విధంగా విక్రయించాలి అనే అంశాల గురించి పరిశీలించి అధికారులు సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగిందని అన్నారు. మిగతా నాలుగు చోట్ల ఏర్పాటు చేయనున్న యూనిట్ లకు తడి చెత్త ను అందజేసేలా చూడడంతోపాటు తడి చెత్త సేకరణకు ప్రత్యేకంగా స్వచ్ఛ ఆటోకు ఒక బిన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో భాగంగా తడి చెత్తను అందించేలా ప్రజలకు అవగాహన కల్పిస్తూ తడి పొడి చెత్తను వేరుగా అందించేలా చూడాలని తెలిపారు. ఇందుకోసం అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో ప్రతి ఆటోకు ఒక వాలంటీర్ ను జత చేసి కంపోస్టు యూనిట్లు, బయోమిథనైజేషన్ ప్లాంట్ లు స్థిరీకరించబడి రాంపూర్ డంప్



యార్డ్ కు జీరో వేస్ట్ వెళ్ళడం ప్రధాన ఉద్దేశం అని అన్నారు. బయో మిథనైజేషన్ ప్లాంట్ ను బాల సముద్రం మార్కెట్ లో ఏర్పాటు చేయడం కోసం ఎమ్ ఆర్ ఎస్ టెండర్ పిలవడం జరిగిందని, సుమారు 100 టన్నుల సామర్థ్యం గల బయో మిథనైజేషన్ ప్లాంట్ ల ఏర్పాటు కోసం జవాన్ లు, సానిటరీ ఇన్స్పెక్టర్ లకు అవగాహన కలిగించి ప్రతిరోజు దాదాపు 100 మెట్రిక్ టన్నుల తడి చెత్తను అందించవలసి ఉంటుందని చెప్పారు. వీటివల్ల కార్పొరేషన్ పర్యావరణ సహిత, ప్లాస్టిక్ రహిత కార్పొరేషన్ గా రూపాంతరం చెందుతుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు.మహా నగరంలోని హోటల్స్, మర్కెట్స్, హాస్టల్ ల నుండి తడి చెత్త సేకరించాలని సూచించారు. కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఈ ఈ మహేందర్ ,ఏఈ సంతోష్ ,సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ ,వావ్ ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసుల చేదనలో ముందంజ

### 2025 సంవత్సరంలో నమోదైన

### 27 మిస్సింగ్ కేసులలో 26 చేదించాం

### ప్రజల భద్రత,కుటుంబాల ఆనందమే తమ లక్ష్యం

### గీసుగొండ సీఐ - డి. విశ్వేశ్వర్

గీసుగొండ నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 2025 సంవత్సరంలో నమోదైన 27 మిస్సింగ్ కేసులలో 26 కేసులు సత్వరంగా పరిష్కరించినట్లు సీఐ డి.విశ్వేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025 సంవత్సరంలో మొత్తం 27 మిస్సింగ్ కేసులు నమోదు కాగా వాటిని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని,శీఘ్ర విచారణతో 26 కేసులు విజయవంతంగా చేధించి,సంబంధిత వ్యక్తులను వారి కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించినట్లు తెలిపారు.గీసుగొండ పోలీస్ వారి కర్తవ్య నిబద్ధతకు ఇది నిదర్శనమన్నారు.సీఐ తెలిపిన మిస్సింగ్ కేసుల వివరాలు ఇలా ఉన్నాయి.. మహిళలు – 18,పురుషులు – 05,పిల్లలు– 03,బాలురు – 01 కలిపి మొత్తం 27 కేసులు నమోదు అయ్యాయి.ఈ కేసుల్లో చాలావరకు కుటుంబ సంబంధ సమస్యలు,వ్యక్తిగత ఒత్తిడి,ప్రేమ సంబంధాలు వంటి కారణాల వలన చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు.ప్రతి కేసును అత్యవసరంగా పరిగణించి విచారణ చేపట్టడం ద్వారా కేసులు పరిష్కరించినట్లు తెలిపారు.తీవ్ర అన్వేషణ,అంతర్రాష్ట్ర సమన్వయం ,టెక్నికల్ విశ్లేషణ,సీసీ కెమెరా ఫుటేజీల పరిశీలన,కాల్ డాటా విశ్లేషణ వంటి పద్ధతులను వినియోగించి తక్షణమే



చర్యలు తీసుకొని కేసు లు ఛేదించినట్లు తెలిపారు. గీసుగొండ పోలీసులు ప్రత్యేక పహారాలు, రాత్రి బృందాల పర్యవేక్షణ ,అంతర్రాష్ట్ర పోలీసుల సమన్వ యంతో పనిచేయడం వలన 26 కేసులను విజయవం తంగా పరిష్కరించినట్లు తెలి పారు. కేవలం ఒక్క బాలుడి మి స్సింగ్ కేసు మాత్రమే పెండింగ్లో ఉందని,ఈ కేసు వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన బాలుడు కావడంతో,అక్కడి పోలీసుల సహకారంతో త్వరలోనే ఈ కేసునుచేదిస్తామన్నారు .పోలీసులు ఎప్పుడూ ప్రజల భద్రత కోసం పనిచేస్తారని,కుటుంబ సభ్యులు ఎవరైనా కనిపించకపో తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ప్రతి కేసును మానవతా దృష్టితో చూడడం, బాధిత కుటుంబాలకు మద్దతు అందించడం,చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం పోలీస్ ల ప్రధాన కర్తవ్యం అన్నారు.మిస్సింగ్ కేసుల చేదనలో చూపిన శీఘ్రత,నిజాయితీ,సామాజిక బాధ్యత గీసుగొండ పోలీస్ బలాన్ని ప్రజలకు మరోసారి రుజువు చేసిందన్నారు.



## తొర్రూరులోని శ్రీ సిరి ప్రైవేట్ హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్

తొర్రూర్నవంబర్.17 మేజర్ న్యూస్ (సూర్య) : జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ సిరి హాస్పిటల్ ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. అనంతరం ఆసుపత్రి ఆవరణ పరిసరాలు పరిశుభ్రం గా లేకపోవడం తో అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రైవేట్ హాస్పిటల్స్ అన్నీ కూడా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వారు అందించే సేవలకు తీసుకునే రుసుముల ధరల పట్టికను, అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని, కన్సల్టింగ్ డాక్టర్స్ పేర్లు ప్రదర్శించాలని, అన్ని అర్హతలు కలిగిన టెక్నీషియన్స్, పారామెడికల్ సిబ్బందిని మాత్రమే నియమించుకోవాలని, వారి వివరాలు జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ ఆఫీస్ కి తెలియచేయాలని, ఒక వేళ డాక్టర్స్ ను మార్చి నట్లయితే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం లో తెలియజేయాలని అన్నారు.అదేవిధంగా తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రా న్ని తనిఖీ చేసి నిమాట్లాడుతూ, సాధారణ ప్రసవాలను పెంచాలని, సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించే లాగా, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె. ప్రసాద్, స్థానిక వైద్యాధికారులు డాక్టర్ మానస, డాక్టర్ నందన, డిపి ఎంఓ వనకర్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విద్యాసాగర్, కెవి రాజు హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్వైజర్ రమేష్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీ లో ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన



### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ

మల్హార్, నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : జస్టిస్ గవాయ్ పై దాడి చేసిన వారిని శిక్షించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షు లు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన మహాదర్న నిరసన సభకు ఎమ్మార్పీఎస్ మల్హార్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. జస్టిస్ గవాయ్ పై దాడి దుర్మార్గమైన చర్య అని ఖండించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ, సిరిపంగ చంటి, పుణపాకల కుమార్, ఎమ్మెస్పీ మండల నాయకులు కన్నూరి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో మెగా వైద్య శిబిరం

## ప్రారంభించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

భీమదేవరపల్లి, నవంబర్ 17(మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఎల్కతుర్తి మండల కేంద్రంలో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రారంభించారు. వరంగల్ కాకతీయ వైద్య కళాశాల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖల సంయుక్త ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేశారు. ప్రజల ఆరోగ్య సౌకర్యాల కోసం ఏర్పాటు చేసిన కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులు ప్రజలకు అవసరమైన సేవలు అందించాలని ఆమె సూచించారు. శిబిరంలో కాకతీయ వైద్య కళాశాల, ఎంజీఎం



ఆసుపత్రులకు చెందిన 38 మంది స్పెషలిస్టులు, 60 మంది పీజీ విద్యార్థులు, ల్యాబ్ టెక్నీషియన్లు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున 35 మంది డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సేవలందించారు. మొత్తం 762 మందికి వైద్య సేవలు అందించగా, అందులో జనరల్ మెడిసిన్ 292, ఎముకల వైద్యం 127, కంటి విభాగం 170, ఇతర విభాగాల్లో మిగిలినవారికి చికిత్స అందించారు. 115 మందిని ఎంజీఎం, జీఎంహెచ్కు రిఫర్ చేశారు. ఈ శిబిరంలో రూ.1.67 లక్షల విలువైన ల్యాబ్ పరీక్షలు, రూ.2 లక్షలకు పైగా విలువైన మందులు పంపిణీ చేశారు. వరంగల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రూ.15 వేల మందులను అందించింది.



కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్య, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరిశ్చంద్రారెడ్డి, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎంపీడీపీ విజయ్కుమార్, ఏఎంసీ చైర్మన్ సంతాజీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 17 మేజర్ న్యూస్:ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలని ప్రజలు సుదూర ప్రాంతాల నుండి ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి తమ సమస్యల పరిష్కారానికై దరఖాస్తులు సమర్పిస్తున్నారని, అట్టి దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా సత్వర పరిష్కారం కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించిన కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని దరఖాస్తులు స్వీకరించారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ప్రజలు అనేక రకాల సమస్యలను తెలియజేస్తున్న నేపథ్యంలో, స్వీకరించిన దరఖాస్తులు ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నామని తెలిపారు. తదుపరి ప్రజావాణి వరకు జీరో పెండింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని





ఆయన స్పష్టం చేశారు. ప్రతి సోమవారం ప్రజావాణి అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించి, దరఖాస్తుల పరిష్కార స్థితిపై సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా, బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించాలి

## బ్యాంక్ సిబ్బంది ప్రజలతో మర్యాద, స్నేహపూర్వకంగా మెలగాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య, ప్రతినిధి నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం మంజూరు నగర్ లో భూపాలపల్లి ఇండియా బ్యాంక్ నూతన శాఖను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఆధునిక, సమగ్ర బ్యాంకింగ్ సేవలను అందించాలనే లక్ష్యంతో, ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన ఇండియా బ్యాంక్ జిల్లాలో నూతన శాఖను ప్రారంభించినట్లు తెలిపారు. ఇండియా బ్యాంక్ శాఖను ఏర్పాటు చేయడం వల్ల వ్యాపారులకు, రైతులకు, మరియు సాధారణ ప్రజలకు ఆర్థిక కార్యకలాపాలు నిర్వహణకు సౌలభ్యత కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన రుణాలు, సబ్సిడీలు ఇతర ప్రాధాన్యత రంగాలకు బ్యాంకింగ్ సేవలను ప్రజలకు సులభంగా అందించి సేవల్లో మన్ననలు పొందాలని సూచించారు. బ్యాంక్ సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ సేవలు అందించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్డిఎం తిరుపతి, ఫీల్ జనరల్ మేనేజర్ ప్రాణేష్ కుమార్, డిప్యూటీ జోనల్ మేనేజర్ కేశవరావు, జోనల్ మేనేజర్ సుధాకర్ రావు, భూపాలపల్లి శాఖ బ్యాంక్ మేనేజర్ ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ విజిలెన్స్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్



వరంగల్, నవంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ విజిలెన్స్ పోలీస్ స్టేషన్ ను సోమవారం చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది యోగక్షేమను అడిగి తెలుసుకున్న చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.



# సామాన్యుల నడ్డి విరుస్తున్న వడ్డీ వ్యాపారులు.. ఇష్టారాజ్యంగా వసూల్

వెంకటాపురం నూగూరు నవంబర్ 17 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో అధిక వడ్డీ వ్యాపారాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. దీంతో వ్యాపారుల చేతిలో అనేక మంది బలైపోతున్నారు. అయినా సరే వారి తీరులో మాత్రం ఎలాంటి మార్పులు రావడం లేదు. అధికారులు మాత్రం ఇలాంటి వారిపై దృష్టి సారించడం లేదు. గతంలో పది రూపాయల వడ్డీ తీసుకునే వ్యాపారులు ఇప్పుడు ఏకంగా 12 రూపాయల పైనే వసూలు చేస్తున్నారు. దీంతో వడ్డీలు కట్టలేక ప్రజలు అల్లాడిపోతున్నారు. అధిక వడ్డీలతో వ్యాపారులు సామాన్యుల నడ్డి విరుస్తున్నారు. అంతేకాకుండా నోటికి వచ్చిన బూతులు తిడుతూ అందరి ముందు వారి పరువు తీస్తున్నారు. ఇలా చేయడం వల్ల అప్పు తీసుకున్న వారు వారు నివసించే ప్రదేశంలో తలెత్తుకుని తిరగలేకపోతున్నారు.ఇకనైనా అధిక వడ్డీ తీసుకొని ఇవ్వకుండా చూడాలని అంటూ వేడుకుంటున్నారు. గతంలో వీరు పెట్టే బాధలు భరించలేక ఓ మహిళ మండలం నుండి వెళ్లిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇంకా ఇలాంటి సంఘటనలు ఎన్ని చూడాల్సి వస్తుందో. అధికారులు అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. వీరు ఆదివారం నుండి శనివారం దాకా వ్యాపారస్తులను



పీడిస్తున్నారుఅయితేదీంతో వడ్డీలకు డబ్బులు తీసుకున్న వారు భయంతో వణికి పోతున్నారు. ఎప్పుడు ఏమంటారో ఎక్కడ పరువు తీస్తారో అని కుమిలిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు మేలుకొని అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలి

### బాలికల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య

గోవిందరావుపేట, నవంబర్ 17 (మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంక్షేమ దేంగా ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి కుంజ సూర్య అన్నారు. కస్తుర్బాగాంధి వసతి గృహంలోని మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. భోజన సదుపాయం ప్రభుత్వం అందజేస్తున్న అదనపు చార్జీలు గానీ, మౌలిక సదుపాయాలు గానీ త్వరితగతిన విద్యార్థినులకు అందజేస్తున్నారా? లేదా? అని హాస్టల్ అధ్యాపక బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అంద





జేస్తున్న అదనపు చార్జీలను వినియోగించుకుని,ఉన్నత విద్యను అభ్యసించి, శిఖరాలను అధిరోహించాలని అన్నారు. సూర్య వెంట ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్ కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, జిల్లా యూత్ కార్యదర్శి నేపాల్ రావు, జిల్లా యూత్ కోశాధికారి ఆకుతోట అన్వేష్, గోవిందరావుపేట మండల యూత్ అధ్యక్షులు చింత క్రాంతి, చల్వాయి మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గొంది కిరణ్, చల్వాయి గ్రామ అధ్యక్షులు వేల్పుకొండ ప్రకాష్ , చిక్కుల వెంకటేష్ , మణిచంద్, ములుగు మండల యూత్ ఉపాధ్యక్షులు కాసర్ల రాజేందర్, జిల్లా యూత్ నాయకులు అప్పిడి మహిపాల్ రెడ్డి, మేకల రాజేష్, నాంపల్లి సుమన్, మండలంలోని సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగ నోటిఫికేషన్ లో మాలలకు అన్యాయం

### హక్కుల సాధనకు మాలలు ఐక్యంగా పోరాడాలి

### మాల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు - తుప్పరి రంజిత్ కుమార్

గీసుగొండ నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): విద్యా,ఉద్యోగ నోటిఫికేషన్లలో మాలకు అన్యాయం జరుగుతుందని మాల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు తుప్పరి రంజిత్ కుమార్ ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేసిన తరువాత ఆరు నెలలుగా విడుదల చేసిన అన్ని నోటిఫికేషన్లో మాలలకు అన్యాయం జరుగుతుందని,దీనిపై ఎవ్వరు స్పందించడం లేదని,మాలల తరపున ప్రతినిధులు స్పీకర్,డిప్యూటీ సీఎం,మంత్రి,ఇద్దరు ఎంపీలు,9మంది ఎమ్మెల్యేలు,ఒక ఎమ్మెల్సీ,చాలామంది కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.రోస్టర్ విధానాన్ని సవరించి రిజర్వేషన్లు రెండు శాతం పెంచాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి చెయ్యాలని డిమాండ్ చేశారు.వర్గీకరణ జరిగేటప్పుడు నోరు విప్పకపోవడం వల్ల మాల జాతికి తీవ్ర అన్యాయం జరిగిందని,మాల విద్యార్థి, ఉపాధి రంగాల్లో, నిరుద్యోగులకు ఉద్యోగ రంగంలో,ఉద్యోగస్తులకు ప్రమోషన్లు అన్యాయం, జరుగుతుందన్నారు. తెలంగాణ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ లో గ్రూప్ త్రీ లో ఉన్న మాల,25 కులాలకు జీరో(0 )పోస్ట్ లు మాలలకు గుండు సున్న అని,ఆరు నెలలుగా అన్ని నోటిఫికేషన్లు అన్యాయం జరుగుతున్న



తెలంగాణ మాల మేధావులు, అన్ని పార్టీలలో ఉన్న అనుబంధం ఉన్న మాల సంఘాలు, ఉద్యోగ సంఘాలు,టీం ఉద్యోగ స్తులు, కొత్తగా పెట్టిన రిటైర్డ్ ఉద్యోగస్తులు పోరాటం చేయా లని అన్నారు.సంఘాలు భవి ష్యత్తు తరాల కోసం ఆలోచిం చడం లేదు, అన్యాయంపై కనీసం చర్చ కూడా చేయలేదు, ఇప్పుడైనా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.మాలలకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమించే సమయం ఆసన్నమైందని,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్లు హక్కులకై బిక్ష మెత్తకండి పోరాడి సాధించుకోవాలని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ విషయంలో నాటకాలు ఆడుతున్నాయని,ఈ దేశంలో ఎక్కడా లేని వర్గీకరణ తెలంగాణలోనే ఎందుకు అమలు చేశారని ప్రశ్నించారు.

## పార్లమెంటు లో 42 శాతం బిసి బిల్లు ఆమోదించాలి

### జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జీ విజయగిరి సమ్మయ్య



మల్హర్, నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : బీసీ 42 శాతం రిజర్వేషన్ ను పార్లమెంట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని భూపాలపల్లి జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జీ విజయ గిరి సమ్మయ్య నాయి డిమాండ్ చేశారు. సోమవారం కొయ్యూరు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బీసీ బిల్లు 42 శాతం రిజర్వేషన్ కు అన్ని రాజకీయ పార్టీలు ఉద్యోగ, విద్య,రిజర్వేషన్ కు అసెంబ్లీలో ఆమోదించాయని హైకోర్టు సుప్రీంకోర్టులో అనుకూలంగా తీర్పు రాలేదని చెప్పారు. బిసి జేఏసీ చైర్మన్ ఎంపీ ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో బీసీ సంఘాలు గత 18న బిసి బందుకు ఇచ్చిన పిలుపుకు సంపూర్ణంగా ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయని ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి పార్లమెంటు సమావేశంలో బిల్లు ఆమోదించాలని డిమాండ్ చేశారు. మేమెంతో మాకు అంత వాటా కావాలి అన్ని రాజకీయ పార్టీలు పార్టీలకు ఆతీతంగా బిసి బిల్లుకు మద్దతు ప్రకటించాలని లేకుంటే చరిత్రలో బిసి ద్రోహులుగా మిగులుతారని అన్నారు.


### పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ఎంఈఓ గడ్డి శ్రీనివాస్



తాడ్వాయి నవంబర్ 17మేజర్ న్యూస్ సూర్య: పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంఈఓ గడ్డి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత బాలిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు రేవతి ఆధ్వర్యంలో పాఠశాలలో ఉన్న పిచ్చి మొక్కలను చెత్తాచెదారని తొలగించి పాఠశాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అలాగే ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు తెలిపారు.పాఠశాల పచ్చదనం తో ఉన్నపుడే ఆహ్లాదకరంగా ఉంటుందని మండలంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ప్రతి స్కూల్లో విద్యార్థులకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా గార్డెన్ ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, సుగుణ,వార్డెన్ శ్రీలత వర్కర్స్ సుగుణ,రజిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### డ్రైవింగ్ చేస్తున్న సమయంలో పిట్స్ రావడంతో డ్రైవర్ మృతి



పర్వతగిరి (నవంబర్ 16 ) సూర్యా న్యూస్ : డ్రైవింగ్ చేస్తున్న సమయంలో విడిచి వచ్చి డాక్టర్ కింద పడి డ్రైవర్ మృతి పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో చోటుచేసుకుంది. బస్తాల లోడుతో ట్రాక్టర్ నడిపిస్తూ కళ్ళడా గ్రామం వడ్లకొండ మల్లయ్య బావి వద్ద వస్తున్న మాలోతు వీరన్న మూర్ఛ రావడంతో ట్రాక్టర్ కిందపడి అక్కడికక్కడే మరణించారు.



# జయ జయ.... శంకర



**శివనామ స్మరణతో హోరెత్తిన శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం**

**కార్తీక చివరి సోమవారం భక్తులతో కిటకిట**

**విశేష కైంకర్యములతో ఆధ్యాత్మిక శోభ**





నెక్కొండ నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : నెక్కొండలోని శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక చివరి సోమవారం భక్తుల సందడి నెలకొంది.భక్తుల శివనామస్మరణతో ఆలయం హోరెత్తింది. జయ జయ శంకర.. హర హర శంకర , ఓం నమశ్శివాయ.. అంటూ భక్తులు పులకించి పోయారు. కార్తీక మాసంలో చివరి సోమవారం కావడంతో అధిక సంఖ్యలో విచ్చేసి విశేష పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో ఉదయం నుండి రుద్రాభిషేకాలు సాగాయి. అన్న పూజతో ... ఆధ్యాత్మిక శోభ పరమశివుడికి ప్రీతిపాత్రమైన కార్తీక చివరి సోమ వారం రోజు అన్న పూజా నిర్వహించారు. తొనుగోరు కిషన్ పద్మ దంపతులు అన్న పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు పులిహోర ప్రసాదం కైంకర్యం నిర్వహించి పంపిణీ చేశారు. అర్ధనారీశ్వరుడిగా.. దర్శనం నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి వారు కార్తీక చివరి సోమవారం రోజున భక్తులకు అర్ధనారీశ్వర అలంకారంలో దర్శనమిచ్చారు. భవాని శంకరులతో అర్ధనారీశ్వర తత్వాన్ని ప్రతిబింబించేలా భక్తులు స్వామి వారిని అలంకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి డైరెక్టర్ హైమా శ్రీనివాస్, వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రావణ్ కుమార్ శాస్త్రి చైతన్య, సొసైటీ చైర్మన్ మారం రాము, మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, బొల్లం పూర్ణచందర్ రాధిక, గందె నాగలింగరాజు సుచరిత,గుమ్మడవల్లి లక్ష్మీనారాయణ స్వరూప దంపతులతో పాటు పలువురు శ్రీ రామలింగేశ్వర స్వామి సేవాసమితి ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.





## కిషన్రావుపల్లి ఫారెస్ట్ రహదారి పనులు షురూ

**చెట్లు తొలగింపు ప్రక్రియ ప్రారంభం**

**మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు**

మల్హర్, నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : ఖమ్మంపల్లి - తాడిచెర్ల టూ భూపాలపల్లి వయా కిషన్రావుపల్లి అటవీ మార్గంగా భూపాలపల్లి 01 ఇంక్లైన్ గని వరకు ఇటీవల స్టేజ్ టూ పర్మిషన్ వచ్చిన విషయం తెలిసిందే కాగా అటవీ మార్గాన రోడ్డు పనులు చేపట్టేందుకు సోమవారం రోజు చెట్ల తొలగింపు ప్రక్రియ పనులను మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు టెంకాయ కొట్టి ప్రారం భించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు మాట్లాడుతూ అతి త్వరలోనే జిల్లా కేంద్రం వరకు రోడ్డు పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. మండల ప్రజల చిరకాల కోరిక నెరవేరవుతుందని హర్షం వ్యక్తం చేస్తూ రోడ్డు పనులు చకచక సాగేందుకు కృషి చేస్తున్న ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ



శ్రీధర్ బాబు కు మండల ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు నాయక్, బండారి నర్సింగ రావు, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ

**కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇప్ప నాగేశ్వరరావు**



తాడ్వాయి నవంబర్ 17మేజర్ న్యూస్ సూర్య : మృతుల కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని మండల ఉపాధ్యక్షుడు ఇప్ప నాగేశ్వరరావు అన్నారు.సోమవారం మండలం లోని బంధాల గ్రామానికి చెందిన నాళి వెంకటయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా వారి దశ దిన కర్మకు హాజరై కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్ర పటానికి నివాళి అర్పించి ఆర్థిక సహాయంగా ఐదు వేల రూపాయలు అందించారు.ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముదురు కోళ్ల తిరుపతి,మాజీ సర్పంచ్ మంకిడి నరసింహ స్వామీ,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మంకిడి ప్రశాంత్, మాజీ ఎంపీటీసీ ఊకె పోతురాజు , మాజీ సర్పంచ్ ఆగబోయిన రామయ్య, మండల యువజన నాయకులు నూనవత్ శ్రీను,పాయం నరసింగరావు,గుమ్మడి మల్లేష్, చేలా నాగేశ్వర్ రావు,ఆగబోయిన సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ కో ఇంచార్జ్ ఏడిఈ గా శ్రీనివాస్



చిట్యాల, నవంబర్ 17 మేజర్ న్యూస్: ట్రాన్స్ కో చిట్యాల సబ్ డివిజన్ ఇన్ ఛార్జ్ ఏడిఈ గా దాసరి శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏడిఈ శ్రీనివాస్ మాట్లాడుతూ చిట్యాల మండలంలో 1993 డిసెంబర్ 1న తాను ఉద్యోగం లో చేరి చిట్యాల లో లైన్ మెన్ గా సుదీర్ఘ కాలం పాటు పని చేసినట్లు చెప్పారు. అనంతరం జిల్లా కార్యాలయంలో పని చేసినట్లు తెలిపారు. ప్రమోషన్ పై చిట్యాల ఏడీఈ గా జిల్లా అధికారులు అవకాశం



కల్పించారని శ్రీనివాస్ అన్నారు. మండలంలో ఉన్న విద్యుత్తు సమస్యల పరిష్కారం కోసం ప్రజల సహకారంతో కృషి చేస్తానని ఏడిఈ దాసరి శ్రీనివాస్ తెలిపారు. అనంతరం టేకుమట్ల ఏఈ ప్రమోద్ , చిట్యాల, టేకుమట్ల మండ లాల సబ్ ఇంజనీర్లు శ్రీనివాస్, సుమంత్, వెంకటేశ్వర్లు కార్యాలయ సిబ్బంది బొకే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# పుల్యాల వసంత అక్రమ పట్టా రద్దు చేయాలి

## పేదలకు పట్టాలు ఇవ్వాలి

## తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా



గోవిందరావుపేట, నవంబర్ 17 (మేజర్ న్యూస్ సూర్య) : పేదలు వేసుకున్న గుడిసెలకు వెంటనే పట్టాలు జారీ చేయాలని, పుల్యాల వసంత పేరుతో మంజూరైన అక్రమ పట్టాలను రద్దు చేయాలని సిపిఎం పార్టీ గోవింద రావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిలి చిట్టిబాబు డిమాండ్ చేశారు. సోమవారం గోవిందరావుపేట తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమ మల్లారెడ్డి, పొదిళ్ల చిట్టిబాబు మాట్లాడుతూ పసర సుందరయ్య నగర్ పరిధిలోని సర్వే నెం.109 ప్రభుత్వ భూమిలో ఐదేళ్లుగా నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని తెలిపారు. అయితే పుల్యాల కృష్ణారెడ్డి అనే లాయర్, తన భార్య పుల్యాల వసంత పేరుతో 40 ఎకరాలను అక్రమంగా పట్టా చేసుకున్నాడని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ భూమిపై వారికి ఎలాంటి హక్కు లేదని, ఎక్కడా సాగు చేయడం లేదని అధికారులు స్పష్టంగా పేర్కొన్నారని వారు గుర్తుచేశారు. చట్టాలకు విరుద్ధంగా ప్రభుత్వ భూమిని అక్రమంగా సొంతం చేసుకున్న కృష్ణారెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా



శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే పేదలు నిర్మించుకున్న గుడిసెలకు వెంటనే పట్టాలు జారీ చేయాలని, వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి కాలనీ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ భూమి కోసం సిపిఎం ఇప్పటికే ఎన్నో సార్లు ఆందోళనలు చేసిన విషయాన్ని నాయకులు గుర్తు చేశారు. గతంలో ఐటీడీఏ పీవో అప్పటి ఇన్చార్జి కలెక్టర్ కృష్ణా ఆదిత్య కూడా ఇది ప్రభుత్వ భూమే అని స్పష్టం చేస్తూ, పుల్యాల వసంతకు హక్కులు లేవని నిర్ణయించిన విషయాన్ని వెల్లడించారు. అదే విధంగా హైకోర్టు కూడా ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పట్టా పొందినట్లు ధృవీకరిస్తూ కృష్ణారెడ్డి వేసిన పిటిషన్ను కొట్టి వేసిందని వారు వివరించారు. అయినా కూడా లాయర్ అనే బలం ఉపయోగించుకొని పేదలపై, రైతులపై కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిరగబెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని అక్రమ పట్టాను రద్దుచేసి పేదలకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గొంది రాజేష్, అంబాల మురళి, కడారి నాగరాజు, గుండు రామస్వామి, గుండు లెనిన్, కాప కోటేశ్వరరావు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, శాఖ కార్యదర్శి శ్రీరామోజు సువర్ణ, చిన్నపెల్లి అశోక్, కోయిల సులోచన, దేవరాజు, గట్టు రామకృష్ణ, మన్సోజు బ్రహ్మాచారి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక సోమవారంమశివాలయాల్లో భక్తుల రద్దీ





వెంకటాపురం నూగూరు నవంబర్ 17 సూర్య మేజర్ న్యూస్: కార్తిక మాసం చివరి సోమవారం కావడం తో వెంకటాపురం మండలంలో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజామునుంచే ఆలయాలకు భక్తులు బారులు తీరారు. భక్తిశ్రద్ధలతో ప్రమిదలు వెలిగించి, అభిషేకాలు నిర్వహిం చారు. భక్తులు ప్రత్యేక పూజ నిర్వహిం చారుదీంతో అంతటా ఆధ్యాత్మిక శోభ నెలకొంది.





# లంబాడీలతోనే మేడారం అభివృద్ధి

## ములుగు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు

## ధరావత్ దేవనాయక్



తాడ్వాయి నవంబర్ 17మేజర్ న్యూస్ : మేడారం మహా జాతర అభివృద్ధి లంబాడీల హయాంలోనే జరిగిందని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు దారావత్ దేవా నాయక్ అన్నారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతరలో శాశ్వత పనులు మేడారం బ్రిడ్జి, పక్కా ఇళ్ళ నిర్మాణం,ప్రభుత్వ కార్యాలయాలు, విశ్రాంతి గదులు, హరిత హోటల్ తోపాటు రోడ్ల నిర్మాణం ఇంగ్లీష్ మీడియం ఆశ్రమ పాఠశాలలు, కళాశాలలు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఏర్పాటు చేసిన ఘనత అప్పటి లంబాడా మంత్రి,ఎంపీ కేంద్రమంత్రి కాలంలోనే అభివృద్ధి అభివృద్ధి చేశారు.ట్రస్ట్ బోర్డు చైర్మన్ పదవిని లంబాడి లకు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన విజ్ఞప్తి చేశారు.చందు లాల్,నెహ్రూ లంబాడి, కోయ ప్రజల మధ్య ఎలాంటి తారతమ్యం జాతి వివక్ష చూపెట్టకుండా మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఆదివాసీలకు ములుగు ఎంఎల్ఏ టికెట్ చర్పా బోజా రావు కు సమతా బావంతో కట్టబెట్టారు.ఇప్పటి ఆదివాసీ నాయకులు కూడా కుల వివక్ష లేకుండా ట్రస్ట్ బోర్డు చైర్మన్ పదవిని లంబాడీలకు కేటాయించి సమతా బావం(గొప్ప మనసు) చాటుకోవాలని సూచించారు.

# డబ్బుల విషయంలో

# గొడవ వ్యక్తి దారుణ హత్య

## సాక్షాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నాం

## సీఐ ములుగు దారం సురేష్



ములుగు క్రైమ్,నవంబర్ 17 (మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా ఏటూరు నాగారం గ్రామానికి చెందిన జాడి సమ్మయ్య ఆదివారం ఉదయం ములుగు మండలం లాలాయగూడెం వచ్చి తనకు రావాల్సిన డబ్బులు సల్లూరి పవిత్ర ను ఇవ్వాల్సిందిగా అడగగా తాత సల్లూరి సాంబయ్య సల్లూరి అనసూయతో సల్లూరి పవిత్ర రేకుల షెడ్డులో కట్టేసి తీవ్రంగా కొట్టి గా చనిపోయాడు. వివరాల్లోకి వెళితే మృతుడు జాడి సమ్మయ్య ఎలక్ట్రిషన్ వర్క్ చేస్తూ ఉండేవాడు ములుగు మండలం లాలాయగూడెం గ్రామానికి చెందిన సల్లూరి పవిత్ర తనకు డబ్బులు ఇవ్వాల్సి ఉండగా ఆదివారం ఉదయం లాలాయగూడెంకు వెళ్లి డబ్బులు అడగగా అతనితో గొడవపడి సల్లూరి పవిత్ర ఆమె తాత సల్లూరి సాంబయ్య సల్లూరి అనసూయ జాడి సమ్మయ్య తో గొడవ పడి రేకుల షెడ్డులో కట్టేసి కొట్టగా చనిపోవడం జరిగినది. సోమవారం ఉదయము జాడి సమ్మయ్య ఇంటికి తిరిగిరాపోయేసరికి వారికి తెలిసిన లాలాయగూడెం బంధువులకు ఫోన్ చేయగా వారు వెళ్లి చూసేసరికి మరణించి ఉన్నాడని ఫోన్ ద్వారా తెలియజేయడం జరిగినది. మృతుని సోదరుడు నాగరాజు ములుగు పోలీసులకు తెలియజేయగా వెంటనే ములుగు సీ ఐ దారం సురేష్, ఎస్ ఐ వెంకటేశ్వరరావు ఘటన స్థలానికి చేరుకొని సంఘటనకు సంబంధించిన సాక్షాదారాలు సేకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వెంకటాపురంలో చలి పంజా

## వరుసగా 4వ రోజు పడిపోయిన ఉష్ణోగ్రతలు









వెంకటాపురం నూగూరు నవంబర్ 17 సూర్య మేజర్ న్యూస్: ములుగు వెంకటాపురంలో చలి పంజా. వరుసగా 4వ రోజు పడిపోయిన ఉష్ణోగ్రతలు వెంకటాపురంపై చలి పంజా విసురుతుంది. నవంబర్ నెల మొదట్లోనే చలి తీవ్రత ఇలా ఉంటే ఇక రానురాను ఎలా ఉంటుందో అని తెలంగాణ వాసులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత మరింత అధికమైంది. ఈ క్రమంలో వరుసగా నాలుగు రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. తెలంగాణలోని అత్యంత కనిష్ట ఉష్ణోగ్రతలు 10.2 డిగ్రీలుగా నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. మరోవైపు మండలంలోని ఏజెన్సీ గ్రామాల ప్రజలను చలి మరింత వణికిస్తోంది. ఉదయం సమయంలో పొగమంచు, చలిగాలులు వీస్తుండగా. రాత్రి సమయంలో చలి తీవ్రత క్రమ క్రమంగా పెరుగుతోంది. ఇక, నవంబర్ నెలలో సగటున 13 నుంచి 17 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కంటే 4 డిగ్రీల నుంచి 5 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. అలాగే రానున్న మూడు రోజులుల పాటు ఇదే తరహా వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు.

### చదువుకున్న పాఠశాల కోసం

# పూర్వ విద్యార్థుల ముందడుగు



**సిఎస్ఐ పాఠశాల అభివృద్ధి కోసం ఆడహాక్ కమిటీ ఎన్నిక**

**పాఠశాల పూర్వ విద్యార్థుల కృషిని అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ రమాజ్యోతి**

పరకాల , నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: చదువుకున్న పాఠశాలను కాపాడుకోవడం కోసం పూర్వ విద్యార్థులంతా ముందుకు రావడం చాలా గర్వంగా ఉందని సీఎస్ఐ మిషన్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రమా జ్యోతి అన్నారు. సీఎస్ఐ మిషన్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం సిఎస్ఐ మిషన్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రమాజ్యోతి అధ్యక్షతన సోమవారం పూర్వ విద్యార్థులు సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం సిఎస్ఐ కరీంనగర్ అధ్యక్ష మండల మేనేజ్మెంట్ కు లోబడి పాఠశాల అభివృద్ధి - కార్యచరణ రూపొందించడం కోసం పూర్వ విద్యార్థుల నుంచి తాత్కలిక అడహాక్ కమిటీని వేయడం జరిగింది. అడ హాక్ కమిటీ చైర్మన్ గా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎబ్బి, ముఖ్య సలహాదారులుగా కే. జే థామస్,( రిటైర్డ్ హెచ్ఎం ) ఓ. చంద్రశేఖర్ ( పి జి హెచ్ ఎం ) ఎం. జేమ్స్ ను, సి ఎస్ ఐ కరీంనగర్ అధ్యక్ష మండల మేనేజ్మెంట్కు ఎక్స్ అఫీషి యో ( ప్రత్యేక హోదా )గా పరిగణంలోకి తీసుకుంటూ ఆడహాక్ కమిటీ కన్వీనర్ గా ఒంటేరు ప్రభాకర్, కోకన్వీనర్ గా కాజీపేట రవీందర్, సెక్రటరీగా చొల్లేటి సునేందర్, కోశాధికారిగా బి. అశోక్, సలహాదారుడుగా ఒంటేరు చక్రి, కన్స్ట్రక్షన్స్ కన్వీనర్స్ గా బొచ్చు కళ్యాణ్, పాలకుర్తి తిరుపతిలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ ఒంటేరు ప్రభాకర్ మాట్లాడుతూ 1948 సంవత్సరంలో స్థాపించి 77 సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు విద్యా ద్వారా తోడ్పాటు అందించిన సీఎస్ఐ మిషన్ ఉన్నత పాఠశాల పూర్వవైభవమే పూర్వ విద్యార్థులు కృషి చేయాలని ఐక్యతగా స్వచ్ఛందంగా ముందుకు రావడం జరిగింది అన్నారు. 2026 -27 విద్యా సంవత్సరంలోపు సి ఎస్ ఐ మిషన్ ఉన్నత పాఠశాల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా కార్యచరణ రూపొందించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. పాఠశాల అభివృద్ధికి నిధుల సేకరణ జరగాలంటే ప్రతి ఎస్ఎస్సి బ్యాచ్ వారందరినీ వాట్సప్ గ్రూపులో యాడ్ చేస్తూ.. కమిటీ తీసుకున్న నిర్ణయాలను.. పనులను తెలియజేస్తూ నిధులను సేకరించడం జరుగుతుందన్నారు. ఆయా నిధులను బ్యాంకు అకౌంట్ తీసి అందులో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి సి ఎస్ ఐ పూర్వ విద్యార్థులు ఎక్కడ ఉన్నా.. ఎంతటి హోదాలో ఉన్న పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వచ్చే నెల డిసెంబర్ 7న 11 గంటలకు అడహాక్ కమిటీ సమావేశమై పాఠశాల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులపై కార్యచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పాఠశాల పూర్వ విద్యార్థులు బొచ్చు అనంతరావు, ఒంటేరు మధు, బొచ్చు శ్రీనివాస్, పాస్టర్ బొచ్చు ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాలలోనే

# రైతులకు మద్దతు ధర

**కొనుగోలు కేంద్రం కోసం సాగం గ్రామస్తుల వినతి**

**వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయించిన కడియం**



జఫర్ గడ్, నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని జఫర్గడ్ మండల ఏపిఎం కుమారస్వామి అన్నారు అన్నారు. సోమవారం మండలంలోని సాగరం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని స్థానిక మాది సర్పంచులు గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాలతో ప్రారంభించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం విక్రహించి ఏ గ్రేడ్ కు రూ.2,389, బీ గ్రేడ్ కు రూ.2,369 మద్దతు ధర పొందాలని సూచించారు. కేంద్రాల్లో రైతులకు అసౌకర్యం కలగకుండా తగిన వసతులు కల్పించడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు తరలిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ వినతిని మన్నించి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు వట్టి చిన్నారెడ్డి, బిక్షపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు, పిన్నింటి శ్రీను సీసీ పరుశరాములు, పంచాయతీ కార్యదర్శి కనకరాజు చేతన్ మహిళా సంఘం నాయకురాలు వివో ఏ సుజాత, రమాదేవి కమిటీ మెంబర్లు అహల్య కళ్యాణి రాధిక తదితరులు పాల్గొన్నారు.

# శివయ్యకు అన్నాభిషేకం

- కార్తీక చివరి సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు
- శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు



దంతాలపల్లి, నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు పెద్దముప్పారం స్వయంభు శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో కార్తీక మహొత్సవాలను పురస్కరించుకొని చివరి సోమవారం స్వామి వారికి అన్నాభిషేకం, అలంకారణ మహొత్సవం నిర్వహించారు. పాలు, పెరుగు,తేనే,నెయ్యి పంచామృతాలతో అభిషేకం చేసి,బిల్వపత్రాలతో పూజించారు. కార్తీక చివరి సోమవారం రోజున స్వామివారికి అన్నాభిషేకం చేస్తే కోరికలు నెరవేరి సంపూర్ణ జ్ఞానం లభిస్తుందని రమణ శర్మ,పవన్ శర్మ ఆలయ అర్చకులు అన్నారు.ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో జరిగే ప్రతి రోజు పూజలకి భక్తులు వచ్చి తమ తమ కోరికల్ని తీర్చుకొని ఆ స్వామివారి ఆశీస్సులు పొందుతున్నారు.అందుకే స్వయంభు శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ఒక చరిత్రగా నిలిచిపోయిందని అన్నారు.





# ప్రజాస్వామ్య పునాదులను ఖూనీ చేస్తున్న

# కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలి

- పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలి
- సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్

మహబూబాబాద్ నవంబర్17మేజర్ న్యూస్ సూర్య): ప్రజాస్వామ్య పునాదులను ఖుని చేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అన్నారు.సోమవారం పట్టణంలోని మల్లు స్వరాజ్యం నగర్ లో సిపిఎం శాఖ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న సమస్యలు చర్చకు రాకుండా మతం పేరుతో యువతరాన్ని పక్కదారి పట్టించడానికి బిజెపి ఆర్ఎస్ఎస్ లు కృషి చేస్తున్నాయని,నేటి యువత పాలకులపై ఉద్యమించాలని అన్నారు.దేశంలో ధరలు, నిరుద్యోగం విపరీతంగా పెరుగుతున్నాయని, దేశ ప్రజలకు ఒకే రకమైన విద్య, వైద్యం అందించడమే కమ్యూనిస్టుల లక్ష్యంమన్నారు. కులం, మతం,ప్రాంతం అనే బేధాలు లేకుండా రాష్ట్ర ప్రజలను పరిపాలిస్తున్న ఏకైక రాష్ట్రం కేరళ మాత్రమేనని గుర్తు చేశారు,కేంద్ర ప్రభుత్వం అంబానీలు, ఆదానీలకు దేశాన్ని దోచిపెడుతుందని మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెబితే రాష్ట్ర ప్రజలందరూ నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించారని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలుగా కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.పట్టణంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలందరికీ ఇంటి పట్టాలిచ్చి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసె వాసులు, ప్రజలు, లబ్దిదారులు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో సమీకరించి రాస్తారోకో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో శాఖ కార్యదర్సులు,పార్టీ సభ్యులు పాల్గొన్నారు




# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్



నెల్లికుదురునవంబర్ 17 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని ఆలేరు,వావిలాల,నరసింహుల గూడెం,రావిరాల,శ్రీరామగిరి,మధనతుర్తి గ్రామాలలో నాన్న కొనుగోలు కేంద్రాలనుసోమవారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో కే ఎస్ ఎస్ చైర్మన్ గూండా వెంకన్న ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలనిఅన్నారు.రైతుల ధాన్యాన్ని తీసుకువచ్చే క్రమంలోఫోన్ నెంబర్ ఆధార్ కార్డుతో కూడిన ధ్రువపత్రాలనుతీసుకొని రావాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలోపిఎసిఎస్ వైస్ చైర్మన్ బొజ్యానాయక్,సీఈవో కత్తుల వెంకన్న,డైరెక్టర్లు బెల్లి నరసయ్య,మద్దెల సమ్మయ్య, తండానరసయ్య,ఉగ్గ దేవేందర్,గోపగాని శేఖర్, నాయకులుగొల్లపల్లి ప్రభాకర్,మాధురిప్రశాంత్,ఎడ్లమహేష్,మందఅశోక్,కొప్పు శ్రీను,పిఎసిఎస్ సిబ్బంది వెంకన్న,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇనుగుర్తి తహాశీల్దార్ గా విధుల్లో చేరిన శ్రీనివాస్



ఇనుగుర్తి, నవంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి తహసీల్దార్ గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న సుంకరి శ్రీనివాస్ ఇనుగుర్తి తహశీల్దార్ గా పదోన్నతిపై వచ్చి బాధ్యతలు స్వీకరించగా సోమవారం విధుల్లోకి చేరారు.తహసీల్దార్ గా శ్రీనివాస్ పూర్తి భాధ్యతలు స్వీకరించడంతో ఇంచార్జి తహసీల్దార్ గా విధులు నిర్వహించిన తరంగిణి డిప్యూటీ తహసీల్దార్ గా కొనసాగనున్నారు.

# అధిక సంఖ్యలో అయ్యప్ప మాల వేసుకున్న భక్తులు



నెల్లికుదురు నవంబర్ 17 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని నైనాల నెల్లికుదురు గ్రామాల అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో కార్తీక మాసంలో చివరి సోమవారంకావడంతో సోమవారం అధికసంఖ్యలో మాలధారణవెసుకున్నారు.తొర్రూరు హరిహర క్షేత్రంలోని అయ్యప్ప స్వామిని దర్శించుకుని ఆలయ అర్చకులుకన్నన్ నంబూద్రి చేతులమీదగా అయ్యప్ప స్వామి కృప కటాక్షాలతో నైనాల గురుస్వామి పెరుమాండ్ల లింగన్న, మాదార మాదారపు అశోక్, నెల్లికుదురు గురుస్వామినాగేంద్రప్రసాద్ తోపాటు దండెంపెల్లి శ్యాము,లక్ష్మణ్,శ్రీను,వేణు,బండిభూషణ్, సింగరం దీక్షిత్, సుమారు15మంది మాల ధరించారు. అనంతరం గురు స్వాములు మాట్లాడుతూ 41 రోజు నియమ నిబంధనలతో భక్తి శ్రద్ధలతోస్వామివారికి పూజలు నిర్వహించి అయ్యప్ప శరణు ఘోషల మధ్య భజన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

# కృత్రిమ కాళ్ళు అమర్చే మెగా క్యాంప్

# సద్వినియోగం చేసుకోవాలి

- ఈనెల 30న అర్హులైన వికలాంగుల ఎంపిక
- రోటరీక్లబ్ అధ్యక్షుడు వేమిశెట్టి కిషోర్ కుమార్




మహబూబాబాద్ నవంబర్ 17మేజర్ న్యూస్ (సూర్య): రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కృతిమ కాళ్ళు అమర్చే మెగా క్యాంప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రోటరీ క్లబ్ అధ్యక్షుడు కిషోర్ కుమార్ అన్నారు.సోమవారం, వికాస్ కాలేజీలో సంస్థ సభ్యులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30న స్థానిక వికాస్ కాలేజీలో కృత్రిమ కాళ్ళ పంపిణీ ముందస్తు కార్యక్రమం నిర్వహిస్తామని,ప్రమాదవశాత్తు కాళ్ళు కోల్పోయిన వాళ్ళు 70సంవత్సరాల లోపు వయస్సు ఉన్నవారు అర్హులన్నారు.30న అర్హులైన వికలాంగులకు నిపుణులచే కాలి కొలతలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం పదిరోజుల వ్యవధిలో కృత్రిమ కాలు అమర్చే క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు.ప్రమాదం జరిగి కాలు కొల్పోయిన తర్వాత కనీసం ఆరునెలల సమయం ఉండాలన్నారు.అమెరికా లోని ఏకం ఫౌండేషన్ సహకారంతో ఖమ్మం రోటరీక్లబ్ ద్వారా మహబూబాబాద్ రోటరీక్లబ్ ఈబృహత్తర మానవీయ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నాడు.రిజిస్ట్రేషన్ల కొరకు 9948427018, 8555033566, 9440042052 నెంబర్లను సంప్రదించాలని కోరారు.ఫోన్ నంబర్, ఆధార్ కార్డ్,ఒక ఫోటో జతచేసి పై నంబర్లకు వాట్సాప్ చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న వాళ్ళు క్యాంపు జరిగే రోజున ఉదయం 9గంటల వరకు స్థానిక వికాస్ కాలేజీ వద్దకు రావాలని సూచించారు. స్థానిక వికాస్ కాలేజీ మహబూబాబాద్ రోటరీక్లబ్ సేవలు గత పదిహేనేళ్లుగా నిరాటంకంగా జరుగుతున్నాయని అన్నారు.ప్రాంతంలో ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహించిన ఘనత రోటరీక్లబ్ దని అన్నారు.ఈకార్యక్రమంలో ట్రెజరర్ శంతన్ రామరాజు, సంస్థ వ్యవస్థాపకులు మాలె నాగేశ్వరరావు, వద్దుల సురేందర్ రెడ్డి,రొటేరియన్ సభ్యులు బిక్కి వెంకటేశ్వర్లు,బోనగిరి గిరిధర్ గుప్త,వల్లాల రమేష్, ముల్లంగి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు చెల్లించకుంటే ఆర్ఆర్

# యాక్టు ద్వారా ఆస్తులు జప్తు చేస్తాం

- స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న
- బకాయిలు చెల్లించి ఆలయ అభివృద్ధికి సహకరించాలి

పాలకుర్తి నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి బకాయి ఉన్న టెండర్ దారులు వెంటనే బకాయిలు చెల్లించకుంటే ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం బకాయి ఉన్న టెండర్ దారుల ఆస్తులు జప్తు చేస్తామని స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో వెంకన్న హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆలయానికి బకాయి ఉన్న టెండర్దారులతో ఆర్డీవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ 2008 నుండి టెండర్ల బకాయిదారులు ఆలయానికి డబ్బులు చెల్లించడం లేదని, బకాయిదారులు పది రోజుల్లోగా డబ్బులు చెల్లించాలని, లేకుంటే ఆర్ఆర్ యాక్ట్ ( రెవెన్యూ రికవరీ యాక్ట్ ) ద్వారా బకాయి టెండర్ దారుల ఆస్తులను జప్తు చేస్తామని, ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను నిలుపుదల చేస్తామని తెలిపారు. ఈనెల 25న మరోసారి బకాయి టెండర్ దారులతో సమావేశం నిర్వహిస్తామని ఆర్డీవో తెలిపారు. టెండర్ బాకాదారులు డబ్బులు చెల్లించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆర్డీవో కోరారు. సమావేశంలో పాలకుర్తి తహసీల్దార్ శ్రీధర్, ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, టెండర్ బకాయి దారులు పాల్గొన్నారు.




## ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

- ఎమ్మార్వో శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభం



నెల్లికుదురు నవంబర్17 మేజర్ న్యూస్ (సూర్య) మండల పరిధిలోనిఐకెపి ఆధ్వర్యంలో ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామంలోరాజమాతగ్రామైక్య సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రాలనుసోమవారం తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో బండారిపార్థసారధి ముఖ్య అతిథులుగాపాల్గొని ఏబీఎన్ నరేంద్ర కుమార్ తో కలిసి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ రైతుఇబ్బందిపడకుండాతగుజాగ్రత్తలు తీసుకోవాలని,ధాన్యాన్ని వెంటనే కాంటపెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు కవిత, సెంటర్ఇంచార్జ్ శ్రీమతి,బుక్ కీపర్ కోమలత,సీసీలు పుల్లయ్య,సోమయ్య, శ్రీనివాస్, వెంకన్న,ఏఈఓ ముజాహిద్,రైతులు నరేష్, వెంకట్ రెడ్డి, శ్రీశైలం, కొయ్యాడియా కాంతం,బైరు శ్రీనివాస్,సతీష్,రవితదితరులు పాల్గొన్నారు.

## సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఝాన్సి రెడ్డి





పాలకుర్తి నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : కార్తీకమాసం చివరి సోమవారం పురస్కరించుకుని పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఉదయం వేళ దేవాలయానికి చేరుకున్న ఝాన్సి రాజేందర్ రెడ్డి ని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. అనంతరం వారు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి అభిషేకం, అర్చన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక హారతి ఇచ్చి, ఆలయ పరిసరాల్లో కొంతసేపు భక్తులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కార్తీకమాసం ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుందని, ఈ పవిత్ర నెలలో చేసే పూజలు ప్రతి ఇంటికి శాంతి, అభివృద్ధి, సౌభాగ్యాలను తీసుకువస్తాయని పేర్కొన్నారు. స్థానికులు దేవాలయ అభివృద్ధి సంబంధిత అంశాలను వారి దృష్టికి తీసుక రాగా, ఈ మద్యే ఎమ్మెల్యే దేవాలయాన్ని సందర్శించిందని, అధికతులతో సమావేశం కూడా నిర్వహించిందని,, త్వరలో అన్ని పనులు పూర్తి అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య మంజుల భాస్కర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి,ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు,మాజీ దేవస్థానం చైర్మన్ చిలివేరు కృష్ణమూర్తి,పాలకుర్తి పట్టణ పార్టీ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య, పెనుగొండ రమేష్,పన్నీరు వెంకన్న,భూక్య భాస్కర్,అనుముల అంజిరావు దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 18 నవంబర్ 2025

# ఒకే రోజు రెండు ప్రసవాలు

**- ప్రసవాల సంఖ్య పెరగడం కోసం వైద్య సిబ్బంది కృషి**
**- సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్**

కమలాపూర్ నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం రోజున రెండు ప్రసవాలు చేయడం జరిగిందని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అంబాల గ్రామానికి చెందిన కుమ్మరి స్వప్న (29) సాధారణ ప్రసవం అయి పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చిందని,కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన కూన శివాత్మిక (24) సాధారణ ప్రసవం కోసం ఎంత ప్రయత్నించిన సాధ్యం కాకపోవడంతో ఆపరేషన్ (సీజేరిన్) చేయడం జరిగిందని ఆమె మగ బిడ్డకు జన్మనివ్వడం జరిగిందన్నారు. తల్లులు పిల్లలు క్షేమంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ హాస్పటల్ పై గర్భిణీ స్త్రీలకు ఎలాంటి అపోహలు అవసరం లేదని వేలకు వేలు ఖర్చు చేసి ప్రైవేట్ హాస్పటల్ కి వెళ్ళాల్సిన అవసరం కూడా లేదన్నారు. మా పై



విశ్వాసం తో రండి మిమ్మల్ని క్షేమంగా ఇంటికి పంపించే బాధ్యత మాది అంటూ గర్భిణీ స్త్రీలకు సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ భరోసా ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య,నర్సింగ్ ఆఫీసర్ లు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ జక్క కొమురయ్య అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ జడ్పీ ఫ్లో లీడర్ పెద్ది స్వప్న





చెన్నారావుపేట నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : మాజీ సర్పంచ్ జక్క కొమురయ్య అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ జడ్పీ ఫ్లో లీడర్ పెద్ది స్వప్న మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ తండ్రి మాజీ సర్పంచ్ జక్క కొమురయ్య అనారోగ్యంతో ఆదివారం నాడు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పి ఫ్లో లీడర్ పెద్ది స్వప్న తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కొమురయ్య నివాసానికి చేరుకొని జక్క కొమురయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కొమురయ్య చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి బానోత్ పత్తి నాయక్. జున్నుతుల రాంరెడ్డి,నెక్కొండ మండల నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,దుగ్గొండి మాజీ ఎంపీపీ భద్రయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అమ్మ రాజేష్,కొండవీటి ప్రదీప్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్, మండల కార్యదర్శి సాదు నర్సింగరావు,మాజీ సర్పంచ్ కుందే మల్లయ్య,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర సుదర్శన్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ కందికొండ విజయ్. టిఆర్ఎస్వి సదిరం వినయ్ కుమార్,మాజీ ప్రజా ప్రతినిధులు. మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు, మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు. కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ,తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర సుదర్శన్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ కందికొండ విజయ్,టిఆర్ఎస్వి సదిరం వినయ్ కుమార్,మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు, మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు. కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ,తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## మృతుడీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



లింగాలఘణపురం నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాల ఘణపూర్ మండలం గుమ్మడవెల్లి గ్రామంలో చెనగచర్ల వెంకటయ్య మరణించగా స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వారి స్వగృహానికి వెళ్లి వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒంటెల శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండలం సిరిసన్న గూడెం గ్రామానికి చెందిన బి.ఆర్.యస్ సీనియర్ నాయకుడు ఒంటెల శ్రీనివాస్ రెడ్డి తల్లి ఒంటెల లక్ష్మి సోమవారం అనారోగ్యం తో మరణించారు. ఈ విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి బౌతిక దేహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి,పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు,నాయకులు కడుదుల కర్ణాకర్ రెడ్డి, పాము శ్రీనివాస్, కత్తి సైదులు, జంపాల ఆంజయ్య,బానోత్ మహేందర్ నాయక్,కారుపోతుల వెంకటయ్య, లాకావత్ వెంకట్ నాయక్, లాకావత్ సురేష్ నాయక్, ఎండీ యాకుబ్,లాకావత్ నాగరాజు తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపికైన చెట్టబోయిన సౌజన్యను సన్మానించిన మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్





చెన్నారావుపేట నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : గత నెలలో జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ జూడో ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ ఫర్ ఉమెన్స్ రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రథమ స్థానం పొంది జాతీయ స్థాయి కి సెలెక్ట్ అయిన చెన్నారావుపేట మండలం, జల్లి గ్రామానికి చెందిన చెట్టబోయిన సౌజన్య ముదిరాజ్ ను మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర కమిటీ సోమవారం నాడు జల్లి వెళ్లి ఘనంగా సన్మానించారు.అనంతరం మెపా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు చెట్టబోయిన శ్రీనివాస్ అనూష ముదిరాజ్ దంపతుల నూతన గృహప్రవేశానికి పులి దేవేందర్ ముదిరాజ్ ,రాష్ట్ర కమిటీ సభ్యులతో హాజరై పెద్దమ్మ తల్లి చిత్రపటం బహూకరించి ఆశీర్వదించారు. మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ చదువే ప్రపంచం అనుకునే ఈ రోజుల్లో ఒక పేద కుటుంబానికి చెందిన సౌజన్య రాష్ట్ర స్థాయిలో జూడో లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక అవడం పలువురికి ఆదర్శం అని కొనియాడీ ముందుండి ప్రోత్సహించిన బాబాయి చెట్టబోయిన శ్రీనివాస్ ను, తల్లి తండ్రులు :నరసింహం స్వామి యశోద ముదిరాజ్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్,రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, హనుమ కొండ జిల్లా అధ్యక్షులు పులి మహేష్ ముదిరాజ్, సౌజన్య తల్లి తండ్రులు నరసింహస్వామి,యశోద,వరంగల్ జిల్లా మెపా ఉపాధ్యక్షులు చెట్టబోయిన శ్రీనివాస్ అనూష, చెన్నరావుపేట మెపా నాయకులు రొడ్డ కుమారస్వామి, వాకిటిస్వామి,చంద్రకళ,ప్రదీప్, లక్ష్మీ,శివ,స్వాతి,హంస వెంకట్ నారాయణ, రఘున,మందబిక్షపతిముదిరాజ్‌లతోపాటు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేత



తరిగొప్పుల నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : తరిగొప్పుల మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామానికి చెందిన గీతా కార్మికుడు మూల అజేందర్ గౌడ్ కు భుజంకు శాస్త్ర చికిత్స అవసరం ఉండగా ఇట్టి విషయాన్ని మండల నాయకులు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపూర్ కిరణ్ గౌడ్ కు సమాచారం అందించగా వారు వెంటనే స్పందించి బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు సమస్య వివరించగా వారు వెంటనే స్పందించి 110000 రూపాయల ఎల్ఓసిని అందించారు ఈ కార్యక్రమంలో కావటి సుధాకర్ ఉపాధ్యక్షులు నీల రాజు పండుగ రాజు ఉదయ్ ప్రశాంత్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్





చెన్నారావుపేట నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ అన్నారు..వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు చెన్నరావుపేట మహిళ సమాఖ్య మండలి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కు అధిక ప్రాధాన్యత ఇస్తూ మహిళల ను ప్రోత్సహిస్తున్నారని ఆయన అన్నారు.. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ అన్నారు..ప్రభుత్వం రైతులకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తూ ఆర్థిక తోడ్పాటును అందించడం జరుగుతుందన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడం వల్ల ప్రభుత్వం 500 ప్రోత్సాహకాన్ని ఇస్తుందని అన్నారు.గత బారసా ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో విఫలం చెందిందని అన్నారు..ఈ కార్యక్రమంలో డిపిఎం దాసు,ఎంపీడీవో వెంకట శివానంద, ఏవో గోపాల్ రెడ్డి, ఆర్ఐ రషీద్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్,మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, నాయకులు కుండే కుమార స్వామి, జోరు వీరయ్యగౌడ్,కందిక సునీల్,ఆయా గ్రామాల కాంగ్రెస్ అద్యక్షులు బాషబోయిన రమేష్, జయరాజ్,మాజీ అధ్యక్షుడు కనకమల్లు, బొంత సారయ్య, చిట్టె లింగయ్య, సీఆర్పీలు భాగ్యలక్ష్మి, మండల సమాఖ్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, కార్యదర్శి మాధవి, కోశాధికారి కవిత, సీసీలు కట్టయ్య, మంజుల, మాణిక్యం, సుజాత, బాబు, మండల సమాఖ్య అకౌంటెంట్,రజిత, నవ భారతి, పద్మావతి, ఆదర్శ, విజయ, భారతి, వివోల ఓబి సభ్యులు, వివో ఏలు సుధా,ఆమని, కోమల, మంజుల తదితరులు పాల్గొన్నారు..

# బోర్లు ధ్వంసం రైతు తీవ్ర ఆవేదన





భీమదేవరపల్లి, నవంబర్ 17(మేజర్ న్యూస్ సూర్య) : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామానికి చెందిన రైతు జుర్రు సంపత్‌కు తీవ్ర నష్టం జరిగింది. గ్రామ శివారులోని తన పొలంలోని బావి వద్ద అమర్చిన రూ.15 లక్షల విలువైన బోరు మోటారు, పైపులు తదితర సామగ్రిని గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి ధ్వంసం చేశారు. తనపై కక్షపూరితంగానే కొందరు వ్యక్తులు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని సంపత్ ఆరోపించారు. రెండు బోర్లు పూర్తిగా కరాబ్ కావడంతో పంటలకు నీరు అందే పరిస్థితి లేక రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. తనను ఆర్థికంగా దెబ్బ తీయడానికే ఇలా చేశారని ఆయన కుటుంబంతో సహా కన్నీటి పర్యంత మయ్యాడు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సంపత్ తెలిపాడు. కేసునమోదుచేసి విచారణప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు.

# 19న భీమదేవరపల్లిలో జూనియర్ కబడ్డీ సెలెక్షన్స్



భీమదేవరపల్లి, నవంబర్ 17(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి జోన్ పరిధిలోని భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల జూనియర్ బాల, బాలికల కబడ్డీ జోన్ సెలెక్షన్లు ఈ నెల 19వ తేదీన కొత్తకొండ హైస్కూల్ మైదానంలో జరగనున్నట్లు జోన్ చైర్మన్ మాచర్ల కుమారస్వామి గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు ఆధార్ కార్డు, పదవ తరగతి మెమోతో హాజరు కావాలని, 2006 జనవరి 18 తరువాత జన్మించి ఉండాలని సూచించారు. బాలుర బరువు 70 కిలోల లోపు, బాలికలు 65 కిలోల లోపు ఉండాల్సిందిగా తెలిపారు. జోన్ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 23న వేలేరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరగనున్న హనుమకొండ జిల్లా స్థాయి జూనియర్ బాల, బాలికల కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొంటారని జోన్ కార్యదర్శి పచ్చునూరి సునీల్ కుమార్ తెలిపారు. జోన్ పరిధిలోని మూడు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు తమ తమ క్రీడాకారులను సమయానికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కబడ్డీ క్రీడాకారులు ఎస్. రవీందర్, ఏ. శ్రీనివాస్, ఎం. కర్ణాకర్, ఎస్. నాగరాజు పీఈటీలు పాల్గొన్నారు.

# శీతాకాలం విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

## - మరిపెడ మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్






మరిపెడ,నవంబర్ 17,మేజర్ న్యూస్ (సూర్య):శీతాకాలంలో చలి తీవ్రత అధికంగా ఉండే నేపథ్యంలో విద్యార్థులకు వసతి గృహాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, చలిగాలులు గదుల్లోకి రాకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని మరిపెడ మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాలు,ప్రభుత్వ సూచనల మేరకు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు వారి వారి పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వసతి గృహాల పరిశీలన తనిఖీలు చేస్తున్నామన్నారు.ఇందులో భాగంగానే సోమవారం ఆయన మహాత్మ జ్యోతిరావు పూలే,తెలంగాణ రెసిడెన్షియల్ వసతి గృహం (బాలికలు)లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి వసతి గృహంలోని డైనింగ్ హాల్, కిచెన్ షెడ్,స్టడీ రూమ్, తరగతి గదులు,స్టోర్ గది పరిసరాలను పరిశీలించారు. ప్రస్తుత శీతాకాల పరిస్థితుల నేపథ్యంలో వసతి గృహంలోని పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని నిత్యం ఆరోగ్య పరిస్థితిలను గమనిస్తూ ఉండాలని చలి తీవ్రతను ఎదుర్కొనేందుకు తగిన ఏర్పాట్లను చేయాలని సూచించారు.అదేవిధంగా పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకుంటూ సానిటేషన్ చేయాలన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం పాలకుర్తి మండల కమిటీ ఎన్నిక

## - అధ్యక్ష,కార్యదర్శులుగా కమ్మగాని పరశురాములు, తాళ్లపల్లి మదర్








పాలకుర్తి నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : కల్లుగీత కార్మిక సంఘం పాలకుర్తి మండల 4వ మహాసభలు ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలోని గౌడ భవన్లో రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మగాని నాగన్న అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య హాజరయ్యారు.వీరిఆధ్వర్యంలో కల్లుగీత కార్మిక సంఘం పాలకుర్తి మండల నూతన కమిటీ 18 మందితో కమిటీ ఏర్పాటు చేశారు.గౌరవ అధ్యక్షులు గాకమ్మగాని నాగన్న,అధ్యక్షులుగా కమ్మగాని పరశురాములు,ప్రధాన కార్యదర్శిగా తాళ్ల పల్లి మదర్, ఉపాధ్యక్షులుగా గిలకత్తుల సుధాకర్,ఆవుల నాగేష్,బత్తిని శ్రీనివాస్,పులి అశోక్,కారుపోతుల వెంకటయ్య, సహాయ కార్యదర్శిగా గూడ రవీందర్ ,ధూపటి నరేందర్,పొన్నం సోమయ్య,కమిటీ సభ్యులుగా గిరగాని నర్సయ్య,ఆవుల శ్రీహర,బత్తిని సోమల్లు,కళ్లెం నరసింహులు,పులి భాస్కర్ ఎన్నికయ్యారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజ మహోత్సవాలు

- ఈ నెల 17న ప్రారంభం, డిసెంబర్ 27న ముగింపు
- కన్నుల పండుగగా ధ్వజారోహణం
- వివరాలు వెల్లడించిన ఆలయ అధ్యక్షులు ఓలం చంద్రశేఖర్
- ప్రధాన కార్యదర్శి పోలేపల్లి యాకూబ్ రెడ్డి
- కోశాధికారి బోగోజు నాగేశ్వర చారి



కేసముద్రం,నవంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరపల్లి రోడ్డులో గల శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజ మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల కాల ఉత్సవాల పూజా కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఉదయం ఏడు గంటలకు కుడిఎట్టం తో (ధ్వజా రోహణం) ప్రారంభించారు. అదేవిధంగా మధ్యాహ్నం మండల కాల అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు ఓలం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి పోలేపల్లి యాకూబ్ రెడ్డి, కోశాధికారి బోగోజు నాగేశ్వర చారి మాట్లాడుతూ..ఈ కార్యక్రమాలు వచ్చే నెల 27 వరకు కొనసాగు తాయని,దీనిలో భాగంగా డిసెంబర్ 7న,నగర సంకీర్తన, పంబ ఆరాట్టు మహా అన్నదాన కార్యక్రమం అదే రోజు సాయంత్రం ఏడు గంటలకు మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించ బడుతుందని తెలిపారు.డిసెంబర్ 24న ప్రత్యేక నైవేద్యశుద్ధి భింబశుద్ధి ఆలయ శుద్ధి జరుగు తుందని,డిసెంబర్ 25న ఉదయం 7 గంటలకు మహా మృత్యుంజయ హెూమం, మహా సుదర్శన హెూమం మహా కుబేర హెూమం , జరుగుతాయని,డిసెంబర్ 26 మహా గణపతి హెూమం ,అష్ట కలశపూజ, వాస్తుబలి , వాస్తు పూజ సాయంత్రం లలితా సహస్రనామ పారాయణము,డిసెంబర్ 27న ఉదయం ఎనిమిది గంటలకు సహస్ర కలశాభిషేకం సాయంత్రం ఏడు గంటల 30 నిమిషాలకు మహా పడిపూజ కార్యక్రమం అనంతరం అగ్ని గుండాల కార్యక్రమం , మండల పూజ ఉత్సవాల ముగింపు ఉంటుందని ఆలయ కమిటీ అధ్యక్షులు ఓలం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి పోలేపల్లి యాకూబ్ రెడ్డి, కోశాధికారి బోగోజు నాగేశ్వర చారి తెలిపారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల తహసీల్దార్ జి.వివేక్,కేసముద్రం సీఐ సత్యనారాయణ,ఎస్ఐ నరేష్ అల్లం నాగేశ్వర రావు,మర్రి నారాయణ రావు,రావుల మురళి , జాటోత్ హరి నాయక్, గుగులోత్ వీరు నాయక్ తరాల వీరేష్,అనుమాండ్ల వేణుగోపాల్ రెడ్డి,కదిర శ్రీనివాస్ ,మాసాడి శ్రీను,గురు స్వాములు తరాల సంపత్, వేముల వెంకటేశ్వర రెడ్డి , పెరుమాళ్ళ ఎల్లా గౌడ్, కూరెల్లి సతీష్, జనగాం వెంకట్ గౌడ్, రుద్ర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ 17మేజర్ న్యూస్): సోమవారం రోజున గ్రీవెన్స్ సెల్ లో నాగరత్న సేవా సంఘం అధ్యక్షుడు బిర్రు. ఇస్తారీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది జనగాం నియోజకవర్గానికి అంబేద్కర్ నాలెడ్జ సెంటర్ మరియు యంగ్ ఇండియా ఇంటర్ గ్రేట్ హై స్కూల్ నర్సరీ నుండి పీజీ వరకు విద్యాలయం కావాలని జనగాం నియోజకవర్గం విద్యలో వెనుకబడి ఉన్నది గ్రామీణ ప్రాంతం లోని నిరుద్యోగులు యువత పోటీ పరీక్షలు కోసం హైదరాబాద్ కు వెళ్తున్నారు నిరుపేద విద్యార్థులు చదువుకోవాలన్న ఇబ్బందిగా ఉంది ప్రభుత్వం నియోజకవర్గానికి అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ మరియు యంగ్ ఇండియా హై స్కూల్ మంజూరు చేస్తానని ప్రభుత్వం చెప్పింది కావున జనగాం నియోజకవర్గానికి వెంటనే మంజూరు అయితే విద్యార్థులకు యువతకు ఎంతగానో ఉపయోగపడుతుంది వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాం

## భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభ విజయవంతం చేద్దాం

**– సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్**



భీమదేవరపల్లి, నవంబర్ 17(మేజర్ న్యూస్ సూర్య): భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఖమ్మంలో జరగనున్న మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. కొమరం భీం జిల్లా జూడోగట్ల నుంచి ఈనెల 15న ప్రారంభమైన జాత మంగళవారం మధ్యాహ్నం ముల్కనూరుకు చేరుకుంటుందని తెలిపారు. ఈ జాతకు సిపిఐ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తక్కలపల్లి శ్రీనివాస్‌రావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కామ్రేడ? కలవనీ శంకర్ నాయకత్వం వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భీమదేవరపల్లి మండల సిపిఐ శాఖ ఆధ్వర్యంలో ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద మహాసభ కు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆదరి రమేష్, నాయకులు బాలరాజు, కిషోర్, కొండ చరణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా కార్తీక దీపోత్సవం



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి నవంబర్ 17 మేజర్ న్యూస్) : కార్తీక మాసం సందర్భంగా జిల్లా కేంద్రంలోని మూడో వార్డు పరిధిలో ఉన్న బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో కార్తీక దీపోత్సవం కన్నుల పండుగగా జరిగింది. కార్తీకమాసం 26వ రోజు సందర్భంగా కన్న పరశురాములు– సత్తెమ్మ, దూడల రమేష్– శోభారాణి దంపతులచే ఆలయ పూజారి మారుపాక శ్యాంప్రసాద్ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. నమః పార్వతీ పతయే హర హర మహాదేవ శంభో శంకర శివోహం.అంటూ ఆధ్యాత్మిక శోభతో భక్తులు కార్తిక దీపాలు వెలిగించి కైలాస వాసుడు పరమశివుని యొక్క నామస్మరణం చేశారు.కార్తీకమాసం పరమేశ్వరుని ప్రతిరోజు విశేషమైన అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించడం వల్ల భక్తులకు స్వామివారి కృపా కటాక్షాలు ఆశిస్సులు లభిస్తాయని నమ్మకం. దీపోత్సవం అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు వెలిగించిన కార్తీక దీపాలు ఆలయంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అనంతరం విష్ణు హరిహరల పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లగిశెట్టి పద్మావతి, దోసపాటి శ్రీలక్ష్మి, కల్పన, నవ్య, నిషిత, సరళ, గూడేళ్ళి సంధ్య, విజయ, విమల, రాజశేఖర్ పాల్గొన్నారు.

## వీల్ చైర్ ఇప్పించండి సార్

**– కలెక్టర్‌ను కోరిన వృద్ధురాలు**

**– తక్షణమే స్పందించిన కలెక్టర్**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 17 మేజర్ న్యూస్: చిట్యాల మండలం ఏఆర్ పల్లి గ్రామానికి చెందిన పి.ఐలమ్మ లోకోమోటర్ వ్యాధితో బాధపడుతూ నడవలేక పోతున్నానని తనకు వీల్ ఛైర్ ఇప్పించాలని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహిళా సంక్షేమ అధికారిని ఐలమ్మకు తక్షణమే వీల్ ఛైర్ మంజూరు చేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో తన సమస్య పట్ల తక్షణమే స్పందించి వీల్ ఛైర్ అందచేయడం పట్ల ఐలమ్మ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.